అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
గురువారం 27 ఏప్రిల్ 2023

సత్తమ్మకు నివాళులర్పించిన పద్మశాలి సంఘం నాయకులు



నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని సంతోష్‌నగర్‌లో మృతి చెందిన నామని సత్తమ్మ (82) మృతదేహాన్ని బుధవారం చిట్యాల భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సంఘం బాధ్యులు జెల్ల మనోహర్, జెల్ల సత్తయ్య, తడక మురళి, ఇనుగంటి కృష్ణయ్య, మిర్యాల సత్యనారాయణ, గంజి గోవర్ధన్, నామని శివలింగం తదితరులు ఉన్నారు.

రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-మునగాల

అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) కొక్కిరేణి గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు డిమాండ్ చేశారు. బుధవారం ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం అధ్యక్షతన శాఖా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.50వేల పరిహారం ఇవ్వాలని కోరారు. వర్షానికి మిర్చి, మామిడి, దానిమ్మ, నిమ్మ కూరగాయల తోటలు దెబ్బతిన్నాయన్నారు.ఈ నెల 29న నర్సింహులగూడెంలో నిర్వహించనున్న ముదిరెడ్డి ఆదిరెడ్డి వర్థంతిని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పోటు పుల్లయ్య, వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షులు ములకలపలి సైదులు, రైతుసంఘం గ్రామ అధ్యక్షులు రావులపెంటవెంకన్న సింగిల్‌విండో డైరెక్టర్ నిడిగొండ శంభయ్య,శాఖ సభ్యులు ఇంటూరి హుస్సేన్ మామిడి గురుమూర్తి, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో కోతలు



ప్రతి సీజన్‌లోనూ దోపిడీకి గురవుతున్న రైతులు
బస్తాకు రూ.3 ఇస్తేనే లోడు వేసుకుంటున్న డ్రైవర్లు
క్వింటాకు 6 కేలోలు కోత విధిస్తున్న మిల్లర్లు
లబోదిబో మంటున్న అన్నదాతలు

నవతెలంగాణ-పెద్దవూర

ఈ యాసంగిలో నియజక వర్గంలోని పెద్దవూర లో 13,832,తిరుమల గిరి సాగర్లో 13,548,అనుముల మండలం లో 20,862,నిడమనూరులో 30,582,త్రిపురారం లో అత్యధికంగా32,897 ఎకరాల్లో మొత్తం 1,11,722 ఎకరాల్లో రైతులు వరి పంటను పండించారు. తద్వారా 3 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు.. ఇందులో తిండి అవసరాలకు, విత్తనోత్పత్తికి 40వేల టన్నులు పోతాయని మిగతా 3 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులుసూచించారు. కానీ నియోజకవర్గములో ధాన్యం కొనుగోళ్లనత్తనడకన సాగుతోంది. వేసవి కావడంతో వరి కోతలు వేగంగా జరుగుతున్నాయి. ధాన్యాన్ని ఆరబోసిన తర్వాతనే కేంద్రాలకు తీసుకెళ్తున్నారు. 5రోజుల నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నియోజకవర్గము కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.

పాటించని నిబంధనలు

రైతులు దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు మద్దతు ధరలు దక్కే విధంగా ప్రభుత్వమే స్వయంగా కొనుగోలుకేంద్రాలను ఏర్పాటుచేస్తే, ఆయా కేంద్రాల నిర్వాహకులు ప్రతిసీజన్‌లో తరుగు పేరిట కోతలు విధిస్తూ రైతులను దోచుకుంటున్నారు. కేంద్రాల నిర్వాహకులు నిబంధనలను పాటించడం లేదనే విమర్శలున్నాయి. రైస్‌మిల్లర్లు, నిర్వాహకులు కుమ్మక్కు రైతులు వరిపంట కోసి మరోసారి శుభ్రంగా తూర్పార పట్టి ఆరబెట్టిన తర్వాత వ్యవసాయ శాఖ విస్తీర్ణాధికారులు ఆ ధాన్యాన్ని పరిశీలించి మాయిశ్చర్ 16 నుంచి 17 శాతం వరకు తేమ ఉండి, తాలు, మట్టిపెళ్లలు, ఇతరత్రా చెత్తాచెదారం లేని ధాన్యానికి కనీస నాణ్యత(ఎఫ్ఏక్యూ) పర్మిట్‌తో పాటు టోకెన్ జారీ చేస్తారు.ఆ మేరకు రైతుల ధాన్యాన్ని కేంద్రం నిర్వాహకులు తూకం వేయాల్సి ఉంటుంది. తూకం వేసిన తర్వాత వెంటనే టాబ్‌లో వివరాలను నమోదు చేసి తక్ పట్టీ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ కేంద్రాల నిర్వాహకులు అవేమి పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కేవలం ఒక చిట్టి మీద మాత్రమే తూకం వేసిన ధాన్యం వివరాలను తాత్కాలికంగా రాసి ఇస్తున్నారు. కొంతమంది రైతులకు సంబంధించిన ధాన్యాన్ని లారీలో లోడ్ చేసిన తర్వాత ఆ కేంద్రానికి కేటాయించిన రైస్‌మిల్‌కు ఆ ధాన్యాన్ని పంపిస్తారు.

కోతలు విధిస్తున్న మిల్లర్లు

ధాన్యాన్ని పరిశీలించి మిల్లర్లు కోతలు విధిస్తున్నారు. ఆ మేరకు కేంద్రం నిర్వాహకులు రైతులు ఇచ్చిన ధాన్యంలో కోతలు విధించి పేమెంట్ కోసం ట్యాబ్‌లో వివరాలను నమోదు చేసి తక్ పట్టీలు ఇస్తున్నారు.

రైస్‌మిల్లర్లు, కేంద్రాల నిర్వాహకులు కుమ్మక్కయి క్వింటాల్‌కు 4 నుంచి 6 కిలోల వరకు తరుగు తీసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ తంతు అంతా ఎక్కువగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసే కేంద్రాల్లోనే జరుగుతుండడం గమనార్హం. గత ఏడాదిన్నర కాలంగా వరి ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా కోతలు విధిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతే కాకుండా బస్తాకు రూ.3 కమీషన్ ఇస్తేనే లారీలకు లోడు ఎత్తుతున్నారు.అయినప్పటి రైతులు నష్టాన్నిభరిస్తున్నారు.రోజుల కొద్దీ కొనుగోలు కేంద్రాలవద్ద పడిగాపులు కాస్తున్నా, మాయిశ్చర్ వచ్చినా గోనె సంచులు ఇవ్వడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

> ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో 'కోత'లు రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి.ఆయా కేంద్రాల ద్వారా రైతులు ప్రతి సీజన్‌లో దోపిడీకి గురవుతూనే ఉన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో పాటించాల్సిన నిబంధనలను కేంద్రాల నిర్వాహకులు పాటించకుండా రైస్‌మిల్లర్లతో కలిసి దోపిడీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఒక్కో క్వింటాలు ధాన్యానికి 4 నుంచి 6 కిలోల వరకు తరుగు పేరిట కోతలు విధిస్తున్నారు.

క్వింటాకు రూ.2060 నష్టపోతున్నారు

మార్కెట్‌యార్డుకు ప్రతిఏడాది కేంద్ర ప్రభుత్వం ధాన్యం మద్దతు ధరలను పెంచుతూ వస్తున్నది.ఏ గ్రేడ్ ధర రూ.2060, కామన్ గ్రేడ్ రకం ధర రూ.2040 వరకు ధర నిర్ణయించారు.ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా, క్వింటాలుకు 4కిలోల తరుగు తీసినా 100 కిలోలు అంటే 2060 రూపాయల వరకు రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కోతలు లేకుండా కేంద్రాల్లో ధాన్యం తూకం వేసిన తర్వాత తక్ పట్టీలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

10తేదీనుంచి పడిగాపులు



వళ్యెం చన్నా రెడ్డి సంగారం

ఈనెల 10 తేదీన పెద్దవూర సబ్ మార్కెట్‌యార్డులోకి 300 బస్తాలు దాన్యం తెచ్చాను.ఎండలకు మాచ్చర్ వచ్చినా బస్తాలు ఇవ్వడం లేదు.16 రోజులుగా పడిగాపులు కాస్తున్నా.లారీలు రావడం లేదు.అధికారులను అడిగితే బస్తాకు మూడు రూపాయల కమీషన్ ఇస్తేనే లారీలు వస్తాయని డ్రైవర్లు చూపుతున్నారని అంటున్నారు. సరే అని ఒప్పుకున్న ఇంతవరకు కొనుగోలు చేయడం లేదు.

మాచ్చర్ వచ్చిన బస్తాలు ఇవ్వడం లేదు.



కర్నాటి సైదిరెడ్డి ..పెద్దవూర

నేను 100 బస్తాలు ధాన్యం 13 రోజుల కింద నుంచి కొనుగోలు కేంద్రాలలోనే ఉంచాను.ఇంటవరకు కొనుగోలు చేయడం లేదు. 18,19వ తేదీల్లో మాయిశ్చర్ వచ్చిన రైతుల పరిస్థితి కూడా అలానే వుంది.

అందుబాటులో ఆధునిక వైద్యం

- కేసీఆర్ హయంలోనే విద్య,వైద్యంలో విప్లవాత్మకమైన మార్పులు
- ప్రయివేటు ఉపాధ్యాయులకు ప్రొఫెషనల్ ట్యాక్స్ ఉత్పనం కాదు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ -నల్లగొండ

ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వ ఆసుపత్రిలలో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. క్యాన్సర్,అంకాలజీతో సహా అన్ని ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయన్నారు. బుధవారం సాయంత్రం నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రయివేటు పాఠశాలల యజమాన్యాల ఆధ్వర్యంలోనీ ట్రస్మా నిర్వహించిన విద్యా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలోనే విద్యా,వైద్య రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయన్నారు. ఏకకాలంలో 8 మెడికల్ కళాశాలలు మంజూరు చేయడం తో పాటు వచ్చే విద్యాసంవత్సరంలో మరో 9 మెడికల్ కళాశాలల ఏర్పాటు చేయబోతున్న సాహసం ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు.హెల్త్ కార్డులు అక్కర లేకుండానే ప్రభుత్వ ఆసుపత్రిలలో ఆధునిక వైద్యం అందుబాటులో ఉందన్నారు. అటువంటి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటు ద్వారా ప్రతి జిల్లా కేంద్రంలో వందలాది మంది ప్రభుత్వ డాక్టర్లు అందుబాటులో ఉన్నారన్నారు. విద్య రంగంలోనూ సంచలనాత్మకమైన మార్పులు సంభవించాయనడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాకా ఏర్పాటు చేసిన 1000 కీ పైగా గురుకులాలో పెరిగిన సీట్ల రద్దీయే నిదర్శనమన్నారు.2014 కు పూర్వం ఇంజినీరింగ్, మెడిసిన్ సీట్లకు డిమాండ్ ఉంటే ఇప్పుడు గురుకులలాలకు డిమాండ్ పెరిగిందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన ప్రైవేట్ ఉపాధ్యాయ,ఉపాధ్యాయనిలకు ఉత్తమ విద్య సేవ అవార్డులను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిసభకు అధ్యక్షత వహించిన ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు యానాల ప్రభాకర్ రెడ్డి, కందాల పాపిరెడ్డి, బీఆర్ఎస్ నేత సుంకరి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

- 1.12 కోట్ల నగదు, రెండు కార్లు, 14 సెల్‌ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ- నల్లగొండ

మిర్యాలగూడ కేంద్రంగా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న 9 మంది నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.కోటీ 12 లక్షల రూపాయల నగదు, 30 లక్షల విలువైన రెండు కార్లు, మూడు లక్షల విలువైన 14 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ అపూర్వరావు తెలిపారు. బుధవారం పోలీస్ హెడ్ క్వార్టర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె నిందితులను హాజరు పరిచి, వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మయూరి నగర్ హౌసింగ్ బోర్డ్‌లో సాయి దత్త అపార్ట్మెంట్లో 303 ఫ్లాట్ నెంబర్ ఇంటిలో చట్ట విరుద్ధమైన క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు ఆకస్మిక దాడి చేసి 9 మంది నిందితులను పట్టుకున్నారు. ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ లో కీలకంగా ఉన్న ప్రధాన నిందితుడు బంటు రాజేష్ కుమార్ మూడేండ్లుగా ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. టెలిగ్రామ్ యాప్ ద్వారా హార్దిక్ బుక్కీ ప్యానల్ నుండి మెయిన్ లైన్ యాక్సిస్‌ని తీసుకుని ఈ లింకును తన బావమ్మర్ది అయిన కోల సాయికుమార్ కు ఫార్వర్డ్ చేశారు. సదరు యాప్ ద్వారా మొబైల్ ఫోన్స్ కు కనెక్ట్ చేసి ఆన్ లైన్‌లో నిందితుల సహాయంతో ఆన్ లైన్ కమిషన్ ద్వారా చాలామందిని నెట్‌వర్క్‌లో జాయిన్ చేసుకున్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నడుపుతున్నారు. సులువుగా డబ్బు సంపాదించడం కోసం వారు ఈ బెట్టింగ్ మార్గాన్ని ఎంచుకున్నారు. రాజేష్ కుమార్ తో పాటు కోలా సాయికుమార్, రాచకొండ జీవన్ కుమార్, నోట్ల సత్యనారాయణ, శాఖమూరి ఉదయ్ కుమార్, బంటు సంతోష్, గంధం నవీన్ కుమార్, బంటు వంశీకృష్ణ, కొండవీటి రాజేష్ లను అరెస్ట్ చేసి గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు రాజేష్ కుమార్ పైన గతంలో హైదరాబాద్ సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లోను క్రికెట్ బెట్టింగ్ కేసు నమోదైంది.జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. కేసును చాకచక్యంగా ఛేదించిన మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, మిర్యాలగూడ టౌన్ సీఐ రాఘవేందర్, ఎస్సైలు శివతేజ కట్టంగూర్ విజయ్ కుమార్, టూ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ గఫార్, కానిస్టేబుల్స్ కొమ్ము రవి, రహిమాన్, హుస్సేన్, వీరబాబు, వెంకటేశ్వర్లు, సైదులును ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

కాలయాపన లేకుండా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ - భువనగిరి

అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. బుధవారం భువనగిరి సుందరయ్య భవన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన ఆ పార్టీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలు అన్ని గ్రామాల్లో తక్షణమే ప్రారంభించాలన్నారు. తడిసిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన వరి పంటకు తోటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి 7,000 కేంద్రాలు తెరిచామని కొనుగోలు కూడా ప్రారంభం చేశామని ప్రభుత్వం చేసిన ప్రకటన వాస్తవాలకు దూరంగా ఉన్నదన్నారు. మార్కెట్లలోకి వచ్చిన ధాన్యం వారాలు గడిచినా కొనకపోవడంతో రైతులు మార్కెట్లలోనే ఉండి ధాన్యం కావలా కాస్తున్నారని తెలిపారు. రెండు రోజులుగా అకాల వర్షాల వల్ల మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం తడిచిపోయిందని ఈ నష్టానికి కమిటీలే భరించాలని అన్నారు. ప్రభుత్వ వెంటనే కొనుగోలు ప్రారంభించాలని నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. ఎకరాకు రూ. 40 వేలకు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు కోతల సమయంలో అకాల వర్షాల వల్ల పంటలకు నష్టం వాటిల్లుతున్నదన్నారు. ధాన్యం మార్కెట్లకు తెచ్చినప్పటికీ కొనుగోలు జాప్యం చేయడంతో వర్షాల బారిన పడి ధాన్యం తడిసిందన్నారు.దీంతో కొనుగోళ్లకు నిరాకరిస్తున్నారు. తూకం వేయడానికి తేమను సాకుగా చూసి కాలయాపన చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు రోజులుగా పెద్ద ఎత్తున వర్షం వాటిల్లిందన్నారు. వరి, తోటలు దెబ్బతిన్నాయన్నారు. మూగ జీవాలు చనిపోయాయన్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. రైతులు ఆందోళనకు దిగక ముందే ప్రభుత్వం కొనుగోలు వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ ,జిల్లా కమిటీ సభ్యులు సిరుపంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ ,బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, మద్దెపురం రాజు, రాచకొండ రాములమ్మ, రేఖల శ్రీశైలం, వేముల బిక్షపతి ,కూరపాటి రాములు ,బుర్రు అనిల్ ,ఈర్లపల్లి ముత్యాలు, వనం రాజు ,బోడభాగ్య , ఇమామ్ పాషా, పల్లెర్ల అంజయ్య, ఎల్లంల సత్యనారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.



ధాన్యం బస్తాలు కూలి ప్రమాదం

- నలుగురు హమాలీలకు గాయాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ధాన్యం బస్తాలు కూలి నలుగురు హమాలీలకు గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నారాయణగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో అనంతారం గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో బుధవారం ఉదయం ధాన్యం బస్తాలు లారీలో లోడ్ వేస్తుండగా ప్రమాదవశాత్తు ముందు నెట్టులో ఉన్న బస్తాలు కూలి హమాలీలపై పడడంతో నలుగురు హమాలీలకు గాయాలయ్యాయి.వారిని వెంటనే అంబులెన్సులో సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు. కాగా హమాలీలు ఉప్పరి వెంకన్న, మామిడి వెంకన్నకు బలమైన గాయాలవ్వగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.భీంపంగి వెంకన్న, నగేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి.బాధితులకు సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి తనవంతుగా రూ.2 వేల ఆర్థికసాయం అందచేశారు.బాధితులను తహసీల్దార్ శేషగిరిరావు, పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, చెన్ను శ్రీనివాసరెడ్డి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మామిడి పరంధాములు, షేక్ మస్తాన్, కట్ల నాగార్జున, మామిడి శేఖర్, ఉప్పర సైదులు, రమణ, తదితరులు పరామర్శించారు.

అవకతవకలను అరికట్టాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవకతవకలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ భాస్కరరావులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా చిట్యాల మండలంలో పిఏసిఎస్, ఐకేపి కొనుగోలు కేంద్రాలలో అదనంగా 300 గ్రాముల తూకం వేస్తున్నారని, భూమి లీజు పేరుతో ప్రతి రైతు వద్ద క్వింటాలకు రూపాయి చొప్పున వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. తూకం వేసిన ధాన్యం లారీల్లో మిల్లులకు తరలిస్తే లారీని ఊర్చడానికి 200 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు లీజుకు తీసుకున్న భూముల కిరాయి జిల్లా వ్యాప్తంగా పిఎస్సిఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులే భరించాల్సి ఉండగా దానికి భిన్నంగా చిట్యాల మండలంలో రైతుల దగ్గర వసూలు చేస్తూ భారం మోపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఐత రాజు నరసింహ, సిపిఐ (ఎం) నాయకుల అవిశెట్టి శంకరయ్య, జిట్టా నగేష్, డి.అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణంని అర్జాల బావి లో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ను అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం తనిఖీ చేశారు. మంగళ వారం రాత్రి ఆకాల వర్షం నేపథ్యం లో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. రాత్రి కురిసిన వర్షానికి జిల్లాలో ఒకటి,రెండు కొనుగోలు కేంద్రాల తప్ప ధాన్యం ఎక్కడ తడవ లేదని అన్నారు. అర్జాల బావి లో కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు.అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల డి.యం.నాగేశ్వర రావు ఉన్నారు.

ఏఈఓపై ఫిర్యాదు చేసిన రైతులు



నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి పంట నష్టం నమోదు వివరాలను పొందుపరచడానికి వెళ్లిన ఏఈఓ వెంకటరెడ్డి రైతులు చెప్పేది వినకుండా త్వర త్వరగా సర్వే నిర్వహించి వెళ్లడంతో రైతులు ఆగ్రహానికి గురై తొందరగా సర్వే నిర్వహిస్తున్నారని ఏఈఓ వెంకటరెడ్డిని అడగగా రైతులపై దురుసుగా ప్రవర్తించారన్నారు. రైతులు ఈ విషయంపై తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గుండు శ్రీను, మెట్టు సోమన్న, జక్కలి సరేష్,మారపాక అంజయ్య, వంగూరి సోమల్లు, వడ్డే వెంకన్న, గర్రు పరుశరామ్, కడియం రమేశ్, కడియం రమేష్, మారపాక శ్రీరాములు, వడ్డె యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా మిగలండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఆపదలో ఉన్న వారికి రక్త దానం చేసి ప్రాణదాతలుగా ప్రతి ఒక్కరూ గుర్తింపు పొందాలని జన చైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారాసాయి సభ్యులు పినపరాల వంశీ శివశంకర్‌అన్నారు బుధవారం పట్టణంలో ఆపదలో ఉన్న ఒక మహిళకు రక్తదానం అవసరం ఉందని తమకు తెలియజేయగా వెంటనే స్పందించి ట్రస్టు సభ్యుడు డాక్టర్ ధనరాజుకు విషయం తెలియజేయగా ఆయన వెంటనే ఏ పాజిటివ్ రక్తాన్ని ఇచ్చారన్నారు.డాక్టర్ ధనరాజు ఇప్పటికే మూడుసార్లు రక్తదానం చేసినట్టు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని రామాలయం వీధిలో బాచిమంచి గిరిబాబు సహకారంతో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణపనులకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ సత్యనారాయణ రెడ్డి వీరారెడ్డి సురేష్ రెడ్డి వెంకట్ రెడ్డి వేముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వాడవాడలా మేడే వారోత్సవాలు నిర్వహిద్దాం

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

చికాగో నగర అమర వీరుల స్ఫూర్తితో మోదీ కార్మిక వ్యతిరేక విధానాలపై వాడవాడలా మేడే సందర్భంగా సీఐటీయూ జెండాలు ఎగురవేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక కార్యాలయంలో ఎం.రాంబాబు అధ్యక్షతన జరిగిన సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 8 గంటల పనిదినాల కోసం సాగిన మహత్తర పోరాటంలో అమరులైన కార్మిక నాయకుల సాక్షిగా నేడు దేశం లో మోదీ ప్రభుత్వం కార్మికులను తిరిగి 200 సవంత్సరాల నాటి పరిస్తితికి తీసుకు వచ్చి 12 గంటలు పని తీసుకొస్తున్నారని విమర్శించారు.లేబర్ కోడ్‌లు తెచ్చి పోరాడి సాధించుకున్న కనీసం వేతన చట్టం, పని భద్రత చట్టం పీఎఫ్, ఈఎస్ఐ లాంటి చట్టాలు లేకుండా చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో చెరుకు యాకలక్ష్మీ , , ఎం శేఖర్ ముత్యాలు, సైదులు, రనపంగి కృష్ణా, సాయి కుమార్,సుందరయ్య, వజ్జె సైదులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం

- మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ- నకిరేకల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా నియోజకవర్గ పార్టీ ముఖ్య డెలిగేట్స్ తో నకిరేకల్ పట్టణం లోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వచ్చిన ప్రతినిధులచే సమావేశం ప్రారంభమైంది. సమావేశానికి ముందుగా తెలంగాణ తల్లి, అమరవీరుల స్థూపం వద్ద, జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలవాలన్నారు. అనంతరం ప్లీనరీ తీర్మానాలను ప్రవేశ పెట్టి ఆమోదించారు. ఈ సమావేశంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, నాయకులు యానాల లింగారెడ్డి, గడుసు శంకర్ రెడ్డి, గాదగోని కొండయ్య, నకిరేకంటి నరేందర్, కొండ వెంకన్న, పన్నాల పావని శ్రీనివాసరెడ్డి, చెవుగోని రజిత శ్రీనివాస్, యాసరపు లక్ష్మీ వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

ఆలేరు మండలం సారాజుపేట గ్రామం నుండి గౌడ సంఘం కాంగ్రెస్ నాయకులు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసం గొంగిడి నిలయంలో బుధవారం దూడల లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ గౌడ సంఘం అధ్యక్షుడు మొరిగాడి భూ చక్రం, కాంగ్రెస్ సీనియర్ నాయకులుతో పాటు 200 మంది బీఆర్ఎస్ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ రచ్చ రామ్ నరసయ్య నేతజి వైస్ ఎంపీపీ రవి స్థానిక సర్పంచ్ బండ పద్మ పర్వతాలు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్ ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
బుధవారం 26 ఏప్రిల్ 2023

మంగళపల్లిలో పండ్ల తోటల నష్టం

నవతెలంగాణ -నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాలకు పండ్ల తోటల నష్టం వాటిల్లింది. నకిరేకల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్ బుధవారం మంగళపల్లి గ్రామంలోని పండ్ల తోటలను పరిశీలించారు. అనంతరం సుమారు 25 ఎకరాలలో పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. వారి వెంట రైతులు ఉన్నారు.

వివోఏల సమ్మెకు పలు పార్టీల మద్దతు

నవ తెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఐ కే పి వీ ఓ ఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి మేడి ప్రియదర్శిని సంఘీభావంగా పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఎస్పి, వివోఏలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు మైనార్టీలకు చేరేలా కృషి అవసరం

- పేద ప్రజల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి
- జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహజాది

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీ ల అభివృద్ధి,సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు మైనార్టీలకు చేరేలా కృషి చేయాలని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహజాది అధికారులను కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రధాన మంత్రి నూతన 15 సూత్రాల కార్యక్రమం,మైనార్టీ ల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు మైనార్టీ లకు కోసం అమలు చేస్తున్న ముఖ్యంగా ఐసీడీఎస్, సర్వ శిక్ష అభియాన్, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, మదర్సా విద్య ఆధునీకరణ, మైనార్టీలకు ఆర్థిక, ఉపాధి రంగాలలో సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరచడం వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రధాన మంత్రి నూతన 15 సూత్రాల కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రభుత్వ యంత్రాంగం లో వివిధ శాఖలలో ఉన్నతాధికారులు గా పని చేస్తున్న వారు పేద ప్రజల అభివృద్ధికి అంకిత బావం తో విధులు నిర్వర్తించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న షాదీ ముబారక్ పథకాన్ని అర్హులైన ప్రతి మైనార్టీ కుటుంబాలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,పెండింగ్ దరఖాస్తులు పరిష్క రించాలని ఆదేశించారు. మైనార్టీ పాఠశాలల్లో ఉర్దూ మీడియం పాఠశాలల్లో సరిపోయే విధంగా టాయిలెట్స్ ఉన్నాయా అని ప్రశ్నించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారా చేసినట్లయితే మెనూ ప్రకారం ఆయా పదార్థాలను అందజేస్తున్నారా అని డీఈఓ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 15 పాయింట్ల పథకాల అమలుపై ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ కు ఆమె సూచించారు. నల్లగొండ పట్టణంలోని సయ్యద్ హాజ్రత్ లతిఫుల్లా షా ఖాద్రి దర్గాకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని తెలిపారు. నార్కట్ పల్లి మండలంలో రఫీ అనే వ్యక్తి సాగు భూమి అతని పేరు పై ధరణి లో,రెవెన్యూ అధికారులు డిక్ల రేషన్ ఇచ్చిన అతని భూమి లోకి వెళ్లకుండా, వారిని సాగు చేయకుండా, విక్రయించకుండా పోలీస్ అధికారులు అడ్డుపడుతున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి 15 పాయింట్ల అమలు పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఇటీవల జిల్లాలో రంజాన్ పండుగ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఇఫ్తార్ పార్టీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రిస్టియన్లకు కోసం క్రిస్మస్ రోజు నియోజకవర్గాల వారిగా వేడుకలు నిర్వహించి గిఫ్ట్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ, పోలీస్ శాఖ తరపున మైనార్టీలకు రక్షణ కల్పిస్తూ ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మైనార్టీ ఆధ్యాత్మిక నాయకులు, ఎన్జీఓ లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మయ్యారు.మొదటగా జిల్లాకు చేరుకున్న జాతీయ మైనార్టీ కమిషన్ సభ్య రాలు సయ్యద్ షహజాది కి జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి అర్ అండ్ బి అతిథి గృహం లో మొక్కను అంద చేసి స్వాగతం పలికారు.సమావేశంలో అర్.డి. ఓ జయ చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణ చారి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి గోశిక బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మా బలం...బలగం ప్రజలే

- త్యాగాలు...క్రమశిక్షణకు మారుపేరు కమ్యూనిజం
- బలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలి
- నియోజక వర్గ జనరల్ బాడీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మా బలం.....బలగం.....ప్రజాలేనని...వారి సమస్యల పరిష్కారమే ఎజెండా ఉద్యమాలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక ఎస్ఆర్ఆర్ గార్డెన్‌లో ఆ పార్టీ నియోజక వర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజా ఉద్యమాలు చేయాలని కోరారు.రాష్ట్రంలో బీజేపీ పాగా వేయాలని మనుషుల మధ్య మత విద్వేషాలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తుందని విమర్శించారు.అందులో భాగంగానే ఇటీవల అమీషా ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తానని ప్రకటించారని దానిని సాకుగా చూపి హిందువులని ఏకం చేసి ఓట్లు పొందాలని చూస్తున్నాడని ధ్వజమెత్తారు.హిందుత్వ ఏజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లి మనుషుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు.దేశాన్ని అమ్మేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ఓడించి బుద్ధి చెప్పాలని కోరారు.బీజేపీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపర్చాలన్నారు.గ్రామస్థాయిలో,వార్డు స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపుని చ్చారు.పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని కోరారు.రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. చట్ట సభల్లో కమ్యూనిస్టులు అవసరం ఉందన్నారు.రాబోయే ప్రజాక్షేత్రంలో కమ్యూనిస్టులు చట్టసభల్లో అడుగుపెడ్తారన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి చైతన్యపర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, భావండ్ల పాండు, పాదూరి శశిధర్‌రెడ్డి, వరలక్ష్మీ, పరుశరాములు, తిరుపతి,రామ్మూర్తి, రొండి శ్రీనివాస్, పాదూరి గోవర్ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ



నవతెలంగాణ-దేవరకొండ

సీఎం కేసీఆర్ గారి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం 'మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు' కార్యక్రమం భాగంగా దేవరకొండ మండలం గొట్టిముక్కుల గ్రామంలో రూ.36లక్షల సీసీ రోడ్డు పనులకు,రూ.16లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. గొట్టిముక్కల రిజర్వాయర్‌తో దేవరకొండ మండలం సస్యశ్యామలం అవుతుందన్నారు. 90శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్,వైస్ఎంపీపీ చింతపల్లి సుభాష్,ఎంపీడీఓ శర్మసర్పంచ్ అయ్యన్న, కాశిరెడ్డి రవీందర్‌రెడ్డి, అనిత,ఎరుకల యాదయ్య, మాజీఎంపీటీసీ జర్పుల చందు,గంగలి పర్వతాలు,దేపా పద్మారెడ్డి, పుణ్యమూర్తుల పర్వతాలు,దేపా రవికిషోర్‌రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ, జర్పుల వినోద్, లింగం, పంచాయతీరాజ్ ఏఈ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ పేదలకు వరం

కల్యాణలక్ష్మీ పేదలకు వరమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌నాయక్ అన్నారు.బుధవారం దేవరకొండ మండలంలోని గొట్టిముక్కుల గ్రామానికి చెందిన గంజి పద్మకు మంజూరైన కల్యాణలక్ష్మీ చెక్కును,చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కల్యాణలక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నలగాసుజానియాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్,వైస్ఎంపీపీ చింతపల్లి సుభాష్, ఎంపీడీఓశర్మ,సర్పంచ్ అయ్యన్న, ఎంపీటీసీ గాజ్జిబాయిబాద్యానాయక్, కాశిరెడ్డి రవీందర్‌రెడ్డి, అనిత,ఎరుకల యాదయ్య, జర్పుల చందు,గంగలి పర్వతాలు,దేపా పద్మారెడ్డి, పుణ్యమూర్తుల పర్వతాలు,దేపా రవికిషోర్‌రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ,జర్పుల వినోద్,లింగం, తదితరులు పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) కందాల ప్రమీల

నవతెలంగాణ -నకిరేకల్

అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా మొదటి ధరకు కొనుగోలు చేయాలని ఏఐకేఎస్ కౌన్సిల్ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని మంగళపల్లి, తాటికల్, చీమల గడ్డ ప్రాంతాలలోని ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు.కాంత చేసిన బస్తాలు లారీలోకి లోడింగ్ చేయకపోవడం వల్ల ఆ బస్తాలు వర్షానికి తడిసిపోయాయన్నారు వాటిని ఎలాంటి షరతులు లేకుండా మిల్లులకు తరలించాలన్నారు అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల కార్యదర్శి మర్రి వెంకటయ్య, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు బచ్చుపల్లి లక్ష్మణరావు, శాఖ కార్యదర్శి మరి బక్కయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు ఆదిరాల దుర్గారావు, మహిళా సంఘం నాయకురాలు చిన్నబోయిన నాగమణి, పైడ్ల లింగయ్య, బహురోజ్ ఇందిర, పన్నాల శశికళ, ఆదిరాల దుర్గారావు, బండమీది ఎల్లయ్య, కందికంటి ఎల్లయ, అంతటి వెంకటయ్య, దొరిపెల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ఆ పార్టీ నాయకురాలు చెన్నబోయిన నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు నాయకులు బహు రోజు ఇందిరా పొన్నాల శశికళ ఆదిమల్ల దుర్గారావు సకుంట్ల నరసింహ జి బుచ్చి రాములు పుట్ట సత్తయ్య భిక్షం రెడ్డి పాల్గొన్నారు.

మేలో సీఎం చేతుల మీదుగా ఉదయ సముద్రం ప్రాజెక్టు ట్రయల్ రన్

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- బ్రహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ పనుల పరిశీలన

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



లక్ష ఎకారాలకు సాగు నీరందించే బ్రాహ్మణ వెల్లంల ఎత్తి పోతల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసుకొని మే నెలలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రాజెక్టు ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు నకరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులను బుధవారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల ఎత్తి పోతల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపుతున్నారని, ఈనెల 21న కలిసినప్పుడు ప్రాజెక్టు పనుల తీరును తనను అడిగి తెలుసుకున్నారని అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ నిర్వహిస్తూ నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఇప్పటికే బ్రాహ్మణ వెల్లంల ఎత్తి పోతల ఉదయ సముద్రం ప్రాజెక్టు మేజర్ పనులన్నీ పూర్తయ్యాయన్నారు . ప్రస్తుతం డ్రై రన్ కొనసాగుతుందని మరో వారం రోజుల్లో ట్రయల్ రన్ నడిపేందుకు అధికారులు సంసిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్ట్ పనులకు సహకారం అందించిన రైతులకు అధికారులకు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ ఈ ఈ సత్యనారాయణ, డిఈ విటల్, సతీష్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లంల ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, చిరునారంపురం సర్పంచ్ కొత్త నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ పనుల పరిశీలన

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులతో కలిసి కట్టంగూరు మండలం పిటం పల్లి వద్ద ప్రాజెక్టు ఓపెన్ ఛానల్ మండలంలోని మండలం చౌడంపల్లి వద్ద పంప్ హౌస్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు .మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పూలే, అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి



కేతపల్లి: ఈనెల 28న జరిగే పూలే, అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు వంటే పాక కృష్ణ కోరారు. మండల కేంద్రంలో బుధవారం జనజాతర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరుగు మహనీయుల జన జాతర కార్యక్రమం నల్లగొండలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు వంగూరి వెంకన్న పెరిక మల్లయ్య అబ్రహం కోటయ్య పాల్గొన్నారు.

ఎల్‌జీఎస్‌కు ఘనంగా సన్మానం



నల్లగొండ: జిల్లా పోలీసు కార్యాలయంలో 35 ఏండ్లుగా సేవలం దిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎల్‌జిఎస్ బి. వెంకటయ్యను బుధవా రం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అపూర్వరావు ఘనంగా సత్కరిం చి పోలీసు కార్యాలయంలో అందించిన సేవలను కొనియా డారు. ఈ అనంతరం ఆయనకు ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ నరసింహ చారి,వెల్ఫేర్ ఆర్ ఐ.స్పర్జన్, రాజ్, హోం గార్డ్ ఆర్ఐ కృష్ణా రావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు,సోమయ్య, సీనియర్ అసిస్టెంట్ గౌసొద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

అవకతవకలను అరికట్టాలి



నవతెలంగాణ- చిట్యాల

ప్రాథమిక పరపతి సహకార సంఘాలు (పిఏసీయస్),ఐకేపి ధాన్యం కొనుగోలు సెంటర్ లలో జరుగుతున్న అవకతవకలను సరిచేసి రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీ శైలం, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం చిన్న కాపర్తి, తాళ్ళవెల్లంల, ఉరుమడ్ల, ఆరెగూడెం తదితర గ్రామాలలో అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం నాడు పరిశీలించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రం కొరకు భూమి లీజు పేరుతో ప్రతి రైతు వద్ద క్వింటాలుకు ఒక్క రూపాయి చొప్పున వసూలు చేయటం విచారకరమన్నారు. కాంటా వేసిన ధాన్యాన్ని లారీ ఎగుమతి చేసి రైస్ మిల్లుకు పంపిస్తే లారీ ఊడ్చడానికి రూ. 200 చొప్పున రైతుల వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు కొత్త బార్దాన్ గోనె సంచులు సరఫరా చేయకపోవడం వల్ల పాత బస్తాలకు రంధ్రాలు పడి వడ్లు రాలిపోతున్నాయనే కారణాలతో బస్తా కు 50 గ్రాముల నుండి 150 గ్రాముల వరకు ధాన్యం అదనంగా తూకం వేయటం వల్ల రైతులందరూ నష్ట పోతున్నారని అన్నారు. ఈ విషయం లో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రైతుల సమస్యలు పరిష్కరించాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మెన్ రుద్రారపుస బిక్షం లను కోరారు. సమస్య లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెలుదామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, మాజీ జెడ్పీటీసీ మెంబరు పామనుగుల్ల అచ్చాలు, ఆ పార్టీ మండల నాయకులు మెట్టు నర్సింహ, నకిరేకంటి రాములు, కోనేటి రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు లోడె విష్ణుమూర్తి, ఇద్దయ్య, హనుమయ్య, దశరథ, యాదయ్య, గోపాల్, బెలిజ మల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద ,ప్రయివేటీకరణ విధానాలను నిరసిస్తూ ప్రచార జాత

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, ప్రయివేటీ కరణ, అవినీతికి వ్యతిరేకంగా సీపీఐ జాతీయ సమితి పిలుపుమేరకు ప్రచార జాతాను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో. బుధవారం ప్రచార జాత కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గాలలో ఏప్రిల్ 27 నుండి 30వ తేదీ వరకు ప్రచార జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదిలో



తెలంగాణ వాటా తెల్చకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ బివెల్లంల ప్రాజెక్టుని పూర్తి చేయాలని ధర్మారెడ్డి పెల్లి, పిల్లాయి పెల్లి కాలువలను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, నార్కట్ పల్లి పట్టణ కార్యదర్శి శ్రీపతి స్వామి, శిర బోయిన మల్లయ్య దుబ్బ ముత్తయ్య పాల్గొన్నారు.

చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- నల్గొండ రూరల్



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్‌చైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్‌బుధవారం మున్సిపాలిటీ 3వ వార్డ్ పానగల్ కి చెందిన జిట్టా జానయ్య కుటుంబానికి రూ.10వేలు, కనగల్ మండలం లింగోటం గ్రామానికి చెందిన పెద్దగోని రమేష్ గౌడ్ కుటుంబానికి రూ.10వేలు, మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన పర్సనబోయిన వెంకటయ్య ముదిరాజ్ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అన్ని విధాల తమ కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగోటం మాజి సర్పంచ్ పోషమళ్ళ లింగయ్య మట్టపల్లి వజ్రం పాలకూరి హరి వేముల హరి అలకుంట్ల భూపాల్ ఆవుల జానయ్య కట్ట వెంకట్ రెడ్డి మద్దెల వెంకన్న పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం డీఎస్ఓ పరిశీలించారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడవడం వలన రైతులు ఆరబెట్టిన తర్వాత కొనుగోలు చేస్తామని తెలిపారు. ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తడిసిన ధాన్యం కొనాలని సీపీఐ(ఎం) వినతి

అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని చిట్యాల మండలం వెలిమినేడు సీపీఐ(ఎం) గ్రామ శాఖ తరపున డియస్ ఓ నకు వినతి పత్రం ఇచ్చారు. రైతులకు నష్టం లేకుండా చూడాలని వారు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల ఎకరాల్లో పంట నష్టం సంభవించిందని, రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటి సభ్యులు నెలికంటి నర్సింహ్మా, అరూరి శంభయ్య, గ్రామ కార్యదర్శి పంది నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ గడ్డం సత్తిరెడ్డి, మామిడి రాములు, బొంగు నరసింహా స్వామి, బొంతల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

నవతెలంగాణ-చివ్వెంల

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని సర్పంచుల ఫోరం జిల్లా కన్వీనర్, స్థానిక సర్పంచ్ దొంగరి కోటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం తుల్జారావుపేటలో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు.తూకాలలో అవకతవకలు జరగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ పత్తిపాక వెంకటేశ్వర్లు, జగదీశ్, సెంటర్ నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమ్మెకు సహకరించాలని వినతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తమ ప్రొహిబిషన్ సమయం నాలుగేళ్లు పూర్తయినప్పటికీ రెగ్యులర్ చేయని కారణంగా ఈ నెల 28 నుండి సమ్మెకు వెళ్తున్నామని, సమ్మెకు సహకరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు ధరావత్ రమేష్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం ఉపాధ్యక్షురాలు ఎగ్గడి దివ్యభారతి, కార్యదర్శి సతీష్, సభ్యులు చంద్రశేఖర్, సోమయ్య, సంజయ్, శివ విజయ్, కృష్ణవేణి, లావణ్య, పంచాయతీ కార్యదర్శుల బృందం ఉన్నారు.





పట్టణ సుందరీకరణకు కృషి

- మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ సుందరీకరణకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషలక్ష్మీనారాయణ అన్నారు.బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని హుజూర్‌నగర్‌రోడ్, గుడిబండరోడ్ ఫ్లైఓవర్‌కు తెలంగాణ రాష్ట్ర సంస్కృతి తెలియచేసే విధంగా ఫ్లైఓవర్ గోడలపైన వెయిస్తున్న పెయింటింగ్స్ ను పరిశీలించి మాట్లాడారు.పట్టణాన్ని తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలతో చిత్రీకరిస్తున్న రంగు రంగుల పెయింటింగ్స్‌తో సుందరంగా ముస్తాబు చేశామన్నారు.వాటి మీద ఎలాంటి వాల్ పోస్టర్లు, పెయింటింగ్స్ వేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.ఆమె వెంట మున్సిపల్ అధికారులు,సిబ్బంది ఉన్నారు.



ప్రభుత్వ భూఆక్రమణను అడ్డుకున్న స్థానికులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని నెమ్మికల్ గ్రామ శివారులో ఎస్‌వీ బోర్ వెల్ ఫంక్షన్‌హాల్ యజమాని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తుండగా బుధవారం స్థానికులు అడ్డుకున్నారు.సర్వేనెంబర్ 497లో ప్రభుత్వ భూమి పక్కన ఎస్‌వీ ఫంక్షన్‌హాల్ ఉండగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న ప్రయత్నం గతంలో ఏ విధంగా ప్రభుత్వం ఆక్రమించుకునేందుకు కంచె వేయగా రెవెన్యూ అధికారులు అడ్డు చెప్పి కంచెను తొలగించారు.మళ్లీ బుధవారం అదే భూమిని సుమారు 20గుంటలు ఆక్రమించి గోడ కడుతుండగా స్థానికులు అడ్డుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు వచ్చి పనులు నిలిపివేశారు.

చర్యలు తీసుకుంటాం

తహసీల్దార్-పుష్ప

ప్రభుత్వభూమిని ఆక్రమించుకునే యజమానిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

ముక్కుడుదేవులపల్లికి కొనుగోలు కేంద్రం మంజూరు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ముక్కుడుదేవులపల్లి గ్రామానికి ధాన్యం కొనుగోలు కేంద్రం కావాలంటూ స్థానిక రైతులు మంగళవారం దంతాలపల్లి-సూర్యాపేట రహదారిపై చేపట్టిన ఆందోళన ఫలించింది.ఎట్టకేలకు జిల్లా అధికారులు ముక్కుడుదేవులపల్లి గ్రామానికి ధాన్య కొనుగోలు కేంద్రం మంజూరు చేశారు. ఇస్తాలపురంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో సబ్ సెంటర్‌గా ముక్కుడుదేవులపల్లి గ్రామానికి అనుమతులు ఇచ్చారు.ఇస్తాలపురం గ్రామానికి చెందిన దాన్యం కొనుగోలుకేంద్రం కమిటీ ముక్కుడుదేవులపల్లి సబ్‌సెంటర్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. దాంతో ఎట్టకేలకు రైతులు చేసిన ఆందోళన ఫలించిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్ర సబ్ సెంటర్ అనుమతికి సహకరించిన తహసీల్దార్ పుష్పకు, ఎస్సై యాదవేందర్‌రెడ్డికి, జిల్లాఅధికారులకు రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



క్రైస్తవుల శ్మశాన వాటిక ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

క్రైస్తవుల శ్మశానవాటిక ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్ కోరారు.నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో గల క్రైస్తవ సమాధుల స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్ల తర్వాత కూడా కొన్ని ప్రాంతాల్లో అంతిమసంస్కారాలకు శ్మశానవాటికలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం దురదృష్టకరమన్నారు.రాజ్యాంగంలోని 21వ ఆర్టికల్ ప్రకారం జీవించే హక్కులో భాగంగానే మనిషి మరణించాక కూడా గౌరవమర్యాదలు, హుందాతనం ఉంటాయని పేర్కొన్నారు, అలాంటి స్మశాన వాటికలు లేక నియోజకవర్గం లో చాలా గ్రామాలు ఉన్నాయని, ఉన్నా కూడా ఇలా కొంతమంది ఆక్రమణ దారులు ఆక్రమణ చేస్తున్నారని వీటి మీద వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో పాస్టర్స్ ఫెలోషిప్ సుధాకర్, సురేష్, దర్మయ్య సమాధుల స్థలం అధ్యక్షులు బచ్చలకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే మొదలు పెట్టాలని, పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షులు అబ్దుల్ ఫరీద్, టీపీఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు శౌరిక, అక్షయ్ తేజ, మోతె మండల అధ్యక్షులు సురేష్, నడిగూడెం మండల అధ్యక్షులు అనిల్, మునగాల మండల అధ్యక్షులు సతీష్, చిలుకూరు మండల అధ్యక్షులు అశోక్‌వర్మ, ఉపేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై మంత్రి మండిపాటు?

- ఇప్పటివరకు కొనుగోలు చేసింది 20 వేల బస్తాలేనా
- కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే చర్యలు తప్పవు
- డీ-ఫాల్టర్లపై దృష్టి సారించాలి?

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ యస్.వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రబీసీజన్‌లో జిల్లా నుండి కొనుగోళ్ల లక్ష్యం ఏడులక్షలా నాలుగు వేల మెట్రిక్ టన్నులు ఉండగా ఇప్పటివరకు కేవలం 20 వేల బస్తాలు మాత్రమే సేకరించడం పట్ల మంత్రి విస్మయం వ్యక్తం చేశారు.213 కేంద్రాలలోధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా ఇంత తక్కువ సేకరించడం ఏమిటంటూ అధికారులను ఆయన నిలదీశారు.ధాన్యం కొనుగోళ్లకు ప్రత్యేక అధికారిని నియమించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని ఆయన వెల్లడించారు.కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే చర్యలు తప్పవంటూ ఆయన అధికారులను హెచ్చరించారు.జిల్లాలో 72 రైస్ మిల్లులు ఉండగా 37 మిల్లులు మాత్రమే ధాన్యం కొనుగోలుకు ముందుకు రావడం ఏంటని ఆయన అధికారులను ప్రశ్నించారు.అదే సమయంలో అటు రైస్‌మిల్లర్లు ఇటు ట్రాన్స్‌పోర్ట్ యజమానులు అలసత్వం ప్రదర్శించరాదని పేర్కొన్నారు.సరిపడా హమాలీలను యుద్ధప్రతిపాదికన నియమించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు.నాణ్యతా ప్రమాణాల పేరుతో కోతలు విధించొద్దని సూచించారు.అదే సమయంలో రైతులకు నాణ్యత అంశంలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల పైనే ఉంటుందన్నారు.అకాల వర్షాలతో ఆందోళన చెందుతున్న రైతులకు అధికారులు బాసటగా నిలబడాలని అధికారులకు మంత్రి సూచించారు.సీఎంఆర్ బియ్యం అక్రమాలపై మంత్రి కొరడా ఝుళిపించారు.అక్రమాలకు పాల్పడ్డ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వారినుండి రికవరీ చేయాలని ఆదేశించారు.డీ-ఫాల్టర్లపై దృష్టి సారించాలన్నారు.తడిసిన ధాన్యం గురించి రైతులు ఆందోళన పడొద్దని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే అదేశించారన్నారు.అకాల వర్షాలకు పంట నష్టం వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.మూడురోజుల్లో పూర్తి వివరాలు సేకరించి రైతులను ఆదుకుంటామని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లతో పాటు అకాలవర్షాలకు సంభవించిన పంట నష్టంపై చిల్లర రాజకీయాలు తగదని ఆయన విపక్షాలకు ఉద్బోధించారు. వ్యవసాయానికి గౌరవం పెరిగిందంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ చలువతోటే అన్నది ప్రపంచానికి తెలుసని మంత్రి వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ప్రభాకర్‌రెడ్డి,వివిధ శాఖల అధికారులు, రైస్‌మిల్లర్లు,ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-నూతనకల్

ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని తాళ్లసింగారంలో బుధవారం చోటుచేసుకుంది.ఎస్సై ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం...అదే గ్రామానికి చెందిన ఆలేటి భిక్షం సోమవారం దినసరి చర్యలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్‌కు చేర్చారు.చికిత్స జరుగుతున్న సమయంలోనే ఈరోజు ఉదయం మృతి చెందడం జరిగిందని తెలిపారు మృతుని సోదరుని కుమారుడు భూపతి కాటమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అదేవిధంగా ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద పడి మృతి చెందిన ఆలేటి భిక్షం కుటుంబసభ్యులను గౌడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్ పరామర్శించారు.ఆయన వెంట జిల్లా నాయకులు తాడూరుసైదులుగౌడ్, చౌగాని శ్రీనివాస్‌గౌడ్, మండలఅధ్యక్షుడు పులుసు లింగమయ్యగౌడ్ ఉన్నారు.

పూలే,అంబేద్కర్ జనజాతరను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

'రాజ్యాంగాన్ని పరిరక్షిద్దాం- మనువాదాన్ని మట్టి పెడదాం' అనే నినాదంతో పూలే,అంబేద్కర్ జన జాతరను జిల్లాలో సామాజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మే 5 న సాయంత్రం 3 గంటలకు గాంధీపార్క్‌లో నిర్వహిస్తున్నామని, ఈ జాతరకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన జీఎంపీఎస్, కేవీపీఎస్, ఆవాజ్, మత్స్యకార్మికసంఘం, రజక వృత్తిదారుల సంఘాల ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశవ్యాప్తంగా ప్రజా, కార్పొరేట్, ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ ఉద్యమం నిర్వహిస్తున్నామన్నారు.బీసీలకు కులగణణ చేపట్టాలని, సామాజిక న్యాయం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నామన్నారు.దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బీజేపీ ప్రభుత్వం మన రాజ్యాంగాన్ని రద్దు చేసి మూడువేల ఏండ్ల కింది నాటి మనువాదాన్ని భారత రాజ్యాంగంలో ప్రవేశపెట్టాలని చూస్తుందని విమర్శించారు.స్వాతంత్ర్య ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేదని, ఆర్ఎస్ఎస్, బీజేపీ దేశభక్తి పేరుతో ప్రభుత్వరంగాన్ని మొత్తం ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయినరవి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు అబ్బగాని భిక్షం, ఆవాజ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్‌జహంగీర్, మత్స్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నల్లమేకల అంజయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు చెరుకు సత్యం పాల్గొన్నారు.



మేడేను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఉమ్మడినల్లగొండడెస్క్

మే ఒకటో తేదీన జరిగే మేడే కార్యక్రమాలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య పిలుపునిచ్చారు.బుధవారం తిరుమలగిరి పట్టణంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిసు_న్నాయన్నారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మికులు తన హక్కు కనీస పనికి తగిన వేతనం ఇవ్వాలని అడగలేని స్థితికి దిగజార్చిన ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న కాలంలో కార్మికులు సరైన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు.



అదేవిధంగా మండలంలోని తొండ గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో ఎండి ఎక్బాల్ ఇంట్లో నాగులగాని మల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు ఎల్లాంల యాదగిరి మాట్లాడారు.మే ఒకటి నుండి ఏడో తారీకు వరకు ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడేను కార్మికులు తమ పర్వదినంగా జరుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐమండలకార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, ఎండి.ఎక్బాల్, ఎల్లాంల సైదులు, నాగులగాని మల్లయ్య కనుకఅశోక్, ఎల్లాంల కొమురయ్య, వెంకన్న, యాకన్న పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలు కాదు.. రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

అధికార బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు ప్లీనరీలను మాని ఆపదలో ఉన్న రైతుల సమస్యలను తీర్చి అకాల వర్షానికి నష్టపోయిన పంట వివరాలు సేకరించి వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్ళెం కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలోని చాపలాగా పరుచుకునిపోయిన వరిపొలాలను, విపరీతంగా రాలిపోయిన మామిడితోటలను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి పంట నష్టపోయిన వివరాలను వ్యవసాయ శాఖచే సేకరించి వెంటనే వరి, నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ.50వేలు, మామిడి ఎకరానికి రూ.లక్ష చెల్లించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నాకు దిగుతామని ప్రభుత్వాని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్, సామ ఉపేందర్‌రెడ్డి,యాస సూరారెడ్డి,వీరమల్ల భాను, ఉప్పుల మురళీ, మరికంటి అశోక్, కనకటి పరుశరాములు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

కంటి వెలుగుతో పేదల జీవితాల్లో నూతన వెలుగులు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు.బుధవారం మండల పరిధిలోని బాలెంల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు రామసాని రమేష్‌నాయుడు, గ్రామ కార్యదర్శి విక్రం, గ్రామవార్డు సభ్యులు, డాక్టర్లు స్రవంతి, సబిత, స్వరూపరాణి, ఆశావర్కర్లు సంధ్య, సబిత, మేరమ్మ అంగన్‌వాడీ టీచర్లు నాగమణి,లక్ష్మమ్మ, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: కంటి వెలుగుతో పేద ప్రజల జీవితాల్లో వెలుగు వస్తుందని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని మాచినపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేన అక్కమ్మ,ఉపసర్పంచ్ బోయిని మహేష్, వైద్యాధికారి కీసర ఆశ్రితరెడ్డి, తారమ్మ, తహసీల్దార్ జమీరోద్దీన్, ఎంపీఓ శశికళ, కార్యదర్శి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి,పన్నాల సైదిరెడ్డి, కుందెన రాజు, బోరా మల్లయ్య, సత్తయ్య ,రమేశ్, యాకుబ్‌చారి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.



సంకినేని ...బహిరంగ చర్చకు సిద్ధమా....!

- డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

పట్టణంలోని జనగామ రోడ్డులో గల వజ్రటౌన్ షిప్ పక్కన మూసీ కాల్వను ఆక్రమించారని బీజేపీ నాయకులు చేసిన ఆరోపణలపై డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్‌స్పందించారు.బుధవారం వజ్ర రైస్‌మిల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.తాను మూసీ కాల్వను అక్రమించినట్టు సంకినేని చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాలకు దూరమవుతానన్నారు.ఆరోపణలు చేయడం,తోక ముడవడం సంకినేనికి అలవాటు, నిరాధార ఆరోపణలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవడం అలవాటుగా మారిందన్నారు.బలహీన వర్గాలకు చెందిన నాపై ,బలహీన వర్గాల నాయకులను పంపడం సరికాదన్నారు.సంకినేనికి దమ్ముంటే స్వయంగా ఆయనే చర్చకు రావాలి,అంతే కాని బలహీన వర్గాల నాయకులని పంపి రాజకీయ వికృతక్రీడకు పాల్పడుతున్నాడన్నారు.సర్వే నెంబర్ 480లో మూసీ కాల్వ ఆక్రమణ జరిగిందని చేస్తున్న ఆరోపణ నిరాధారం,మూసీ కాల్వను అక్రమించలేదన్నారు.కలెక్టర్ ఏర్పాటు చేసిన నలుగురు సభ్యుల కమిటీ రిపోర్ట్ ఇచ్చిందన్నారు.బలహీన వర్గాలను వేధించడమే సంకినేని పని అని,వజ్ర రైస్ మిల్ ఏర్పాటు చేసిన దగ్గర నుండి చాలా నిజాయతీగా రైతులకు సేవ చేస్తున్నామన్నారు.రాష్ట్ర స్థాయిలో కస్టమ్ మిల్లింగ్ రైస్ ఇవ్వడంలో వజ్ర రైస్‌మిల్ అగ్రస్థానంలో ఉన్నదన్నారు.నన్ను అడ్డం పెట్టుకొని మంత్రి జగదీశ్‌రెడ్డి మీద ఆరోపణలు చేయాలనుకుంటే సూర్యుడి మీద ఉమ్మివేసినట్టేనన్నారు.ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి మహానాయకునిగా సంకినేని ఫీల్ అవుతున్నాడన్నారు.20సంవత్సరాలుగా వార్డు మెంబర్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి నిత్యం ప్రజల్లో ఉంటున్నా నన్నారు. సంకినేనిని సొంత ఊరికి తరిమే వరకు తన పోరాటం ఆగదని హెచ్చరించారు.

ప్రాథమిక వైద్యశాలలో నార్మల్ ప్రసూతి నిర్వహించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రాథమిక వైద్యశాలలో నార్మల్ డెలివరీలను నిర్వహించాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు.బుధవారం ప్రాథమిక వైద్యశాలను ఆయన సందర్శించి న్యూట్రిషన్ కిట్‌గదిని పరిశీలించారు.రికార్డులను పరిశించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు ఆయన తిమ్మాపురంలో జరుగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లి కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.నెలవారీగా టీకాలను వివరాల అడిగి తెలుసుకున్నారు.డాక్టర్ వెంకటరమణ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి తిమ్మాపురం రొటీన్ ఇమ్యునైజేషన్ సెషన్‌ను తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీప్, డాక్టర్ మణిరత్నం, సీహెచ్ఓ చరణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





నర్సరీకేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని ఆవాస గ్రామమైన సీతారాంపురం గ్రామంలో గల వననర్సరీకేంద్రాన్ని ఎంపీడీవో ఉమేష్‌చారి మొక్కలను పరిశీలించారు.మొక్కలకు రోజువారీగా నీరందించి సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేందర్‌రావు, కార్యదర్శి నాగయ్య,టీఏ దీపిక పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 28 నుండి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కోసం జరిగే సమ్మెకు సహకరించాలని బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జమీరోద్దీన్‌కు,ఎస్సై ప్రసాద్‌కు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గంగరాజు ఉమేష్,వెంకరెడ్డి, తాళ్లపల్లి వెంకన్న, మధుసూదన్‌రెడ్డి వినోదంశృతి, సత్యవతి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో డాక్టర్ నగేష్



ఆలేరు టౌన్ : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రారంభించిన భారత్ జోడో యాత్రలో భాగంగా సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ధర్మసాగర్ మండలానికి విచ్చేసిన సందర్భంగా , ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్ పాదయాత్రలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ నీలం వెంకటస్వామి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ , ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

4

గురువారం 27 ఏప్రిల్ 2023

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని బస్వాపూరం గ్రామంలో మంగళవారం రాత్రంతా కురిసిన వర్షానికి బస్వాపూరం గ్రామానికి చెందిన రైతు చిక్క పాండుకి చెందిన పాడి గేదె మృతి చెందింది. బస్వాపూరం పాల సంఘం చైర్మన్ మదర్ డెయిరీ డైరెక్టర్ బాధిత రైతు చిక్క పాండుకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ్య కారుల సంఘము చైర్మన్ ఉడుత శ్రీశైలం, పాల ఉత్పత్తి దారుల సంఘము డైరెక్టర్లు రాసాల నరేష్, రాసాల దేవేందర్, మచ్చ ఎల్లేష్, ఆరుముల్లా కృష్ణ, ఉడుత లక్ష్మి, మాజీ చైర్మన్ ఉడుత నర్సింహ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్‌గా పరిగణించి కొనుగోలు చేయాలి



- సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

నవతెలంగాణ రామన్నపేట

అకాల వర్షం మూలంగా తడిసిన ప్రతీ దాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి తడిసిన దాన్యాన్ని ఎ గ్రేడ్ గా పరిగణించాలని సీపీఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మునిపంపుల గ్రామ దాన్ని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోతలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా ఇప్పటికి కొనుగోలు ప్రారంభించక ఊడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల వద్ద సరైన పట్టాలు లేకపోవడం మూలంగా చేతికొచ్చిన పంట నేలపాలైందన్నారు. కొనుగోలు కేంద్రంలో కనీస సదుపాయాలు లేక, భూమి ఎత్తు పల్లాల ములంగా దాన్యం వరదకు కొట్టుకుపోతుందన్నారు. ప్రభుత్వం దాన్యం కొనుగోలును ప్రారంభించకపోవడంతో ప్రతి నిత్యం బిక్కుబిక్కుమంటు గడపాల్సివ స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, నాయకులు యం.డి మైనొద్దిన్, తాళ్ళపల్లి జితేందర్, తొలుపునూరి చంద్రశేఖర్, జోగుల శ్రీనివాస్, మేడి బాషయ్య అప్పం సురేందర్, మేకల రమేష్, కానుకుంట్ల ఉప్పల్, ఆకుల శేఖర్, కుక్కడపు స్వామి, తాళ్ళపల్లి హరికృష్ణ, ఖలిమొద్దిన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం : అకాలంగా కురిసిన వడగండ్ల వర్షం వల్ల తడిసిన రైతుల ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన రైతుల ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు.మార్కెట్లో రైతులు పోసుకున్న వరి ధాన్యం పూర్తిగా తడవడం వలన రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. తడిసినధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. సీపీఐ (ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరినర్సిరెడ్డి,జిల్లాకమిటీసభ్యులు గు%శీ%టొజు. శ్రీనివాసాచారి,సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, మల్లెపల్లి లలిత,సర్వి కిరణ్, మల్లెపల్లిదుర్గరెడ్డి, సర్కంటి మహేంద్రరెడ్డి, ఆరుట్ల శంకరయ్య, మండలోజు విశ్వనా దం,తదితరులు పాల్గన్నారు.

బొమ్మలరామారం : గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు నష్ట పోతున్నారని, వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ అధ్వర్యంలో మండలంలో మర్యాల గ్రామంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి తడసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రమేష్, నరేష్ ,గోపి, బాలకృష్ణ ,మధు ,మల్లేష్, దేవేందర్ ,బాల నరసింహ ,సత్తయ్య, వసంత ,స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : అకస్మాత్తుగా వాతావరణం లో మార్పు కారణంగా ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షాలకు కొనుగోలు కేంద్రాల దగ్గర రాశులుగా పడి ఉన్న ధాన్యం తడిసి ముద్దవ్వడంతో ఆ ధాన్యాన్ని ప్రభుత్వం ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని రైతు సంఘం మండల అధ్యక్షులు పిక్క గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .బుధవారం వారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో 25% వరి పంట రాలడంతో రైతులు కన్నీరు మునిరవుతున్నారని సూచించారు వారికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని కోరారు.



వలిగొండ రూరల్ : అకాల వర్షం కారణంగా వ్యవసాయ మార్కెట్లలో తడిసిన ధాన్యాన్ని 'ఏ' గ్రేడు కింద వెంటనే కొనుగోలు చేయాలని,వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను నష్టం పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపి(ఐ)ఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,రైతు సంఘం మండల నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పులిగిల్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సందర్శించారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని 'ఏ' గ్రేడు కింద కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు బుగ్గ చంద్రమౌళి,సహాయ కార్యదర్శి మారబోయిన నర్సింహ,నాయకులు దొడ్డి భిక్షపతి,వేముల అమరెందర్,వడ్డేమాని మధు,కొమ్మిడి సత్తి రెడ్డి,వరికుప్పల శంకరయ్య, కొమ్మిడి రఘునాద్ రెడ్డి,బొడ్డు నర్సింహ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : తడసిన ధాన్యాన్ని కూడ గ్రేడ్ -ఏగా పరిగణించి, యుద్ధ ప్రాతిపాదికనకొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలోని ఐకేపీ కేంద్రం లోని తడసిన ధాన్యాన్ని, రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సకాలంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఇబందులకు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముషిపట్ల ఉపసర్పంచ్ కేమిడి మల్లేశం, రైతులు కొనతం సుదర్శన్ రెడ్డి, బీమిడి వెంకట్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, ముత్యం రెడ్డి, సూరం మల్లారెడ్డి, పైల్ల రామ్ రెడ్డి, నేర్లకంటి సత్తయ్య, కేమైడి సైదులు, గనగాని నర్సింహ,కేమిడి ముత్యాలు, బీరయ్య, నరేందర్ రెడ్డి, మిర్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఇటీవల అకాల వర్షాలకు మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని, రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మండల కేంద్రంలో బుధవారం విలేకరులకు ఒక ప్రకటనలో కోరారు. అకాల వర్షం కారణంగా వరి ధాన్యం పండించిన రైతుల అచేతన పరిస్థితి నుండి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



చౌటుప్పల్:ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా మార్కెట్లలో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్‌చేస్తూ బుధవారం సీపీఐ(ఎం) మున్సిపల్‌కమిటీ ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యం రాశులను పరిశీలించారు. ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా రైతులతో మాట్లాడి వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, రైతుసంఘం మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ధర్మయ్య, నాయకులు ఉష్కాగుల శ్రీను, దాసు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, అరిగె బీరప్ప, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- వాడవాడలా మేడే వారోత్సవాలు నిర్వహించాలి
- సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-చౌటుప్పల్



కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మేడే పోరాట స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని, వాడవాడలా మేడేను ఘనంగా నిర్వహించాలని సీఐ టీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపుని చ్చారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో మండల, పట్టణ జనరల్‌బాడీ సమావేశం ఆ సంఘం మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తెచ్చిందని విమర్శించారు. మే 1 నుండి 7 వరకు మేడే వారోత్సవాలు నిర్వహించాలని, వారోత్సవాల్లో అమరవీరుల ఫోటోలతో సభలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు, బతుకమ్మలు, బోనాలు, వివిధ కళారూపాలు నిర్వహించి ప్రత్యామ్నాయ సంస్కృతిని అమలుచేయాలని కోరారు. మే 29న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని హైదరాబాద్‌లో రాష్ట్ర లేబర్ కమిషన్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, నాయకులు చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య ఆకుల ధర్మయ్య, ఎర్ర ఊషయ్య, దాసు, గడ్డం వెంకటేష్, జొన్నకంటి దేవ, వెంకటేశం, నెల్లికంటి నర్సింహ, యాదయ్య, సుజాత, మీసాల రవి, బిక్షపతి, అలివేలు, బొడ్డు అంజిరెడ్డి, ఎస్‌కె.మదార్, యాట ముత్యాలు, మానె సాలయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని, ఆ గణత కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని మహబూబ్ పేటలో బుధవారం కంటి వెలుగు పథకాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోకి ఎక్కడాకూడా కంటివెలుగు లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, స్థానిక సర్పంచ్ ఆరే స్వరూప మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రభాకర్,పీఏసీఎస్ డైరెక్టర్లు ఆర్య రమేష్ గౌడ్, గడ్డమీద శ్రీనివాస్, వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వంగపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, స్థానిక సర్పంచ్ కానుగు కవిత బాలరాజు గౌడ్, ఎంపీటీసీ రేపక మౌనిక మహేందర్, ఉపసర్పంచ్ రేపాక స్వామి, డైరెక్టర్లు కానుగ బిక్షం గౌడ్, గడ్డమిది శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వగ్గు మల్లయ్య, వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బృందావన్ కాలనీలో ఆత్మీయ సమ్మేళనం

- ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పురపాలక సంఘంలోని బృందావన్ కాలనీలో బుధవారం కాలనీ వాసులు, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార బ్యాంక్ చైర్మెన్ టైగర్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అంటే, అభివృద్ధికి సోపానం లాంటిదన్నారు. బృందావన్ కాలనీ లో, కాలనీవాసులు అభివృద్ధి పనులను కోరగా మొదటిగా డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఆలేరు మున్సిపల్ కమిషనర్ చక్రపాణిని తక్షణమే డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కాలనీవాసులు గొంగిడి మహేందర్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో చైర్మెన్ మొరిగాడి చంద్రశేఖర్, ఘనగాని నర్సింహులు, ఘనంగాని ఆనంద్, మాజీ సర్పంచ్ చింతకింది మురళీ, మున్సిపల్ వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్ , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ,ఆలేరు మార్కెట్ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ సీసా రాజేష్ గౌడ్,3వార్డు కౌన్సిలర్ బేతి రాములు,మాజీ సర్పంచ్ చింతకింది మురళి, సుంకరి రఘు , వెంకటేష్, కూతాటి అంజన్ కుమార్, పూల శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలి



- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ- బీబీనగర్

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ప్రజలు ఉండాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతూ దేశంలోనే అగ్ర గామిగా ఉందన్నారు. రానున్న కాలంలో ప్రజలు కేసీఆర్ కు అండగా నిలబడాలని మరోసారి రాష్ట్ర సారాధ్యం బాధ్యతలు కేసీఆర్ కు అందించాలని కోరారు. అనంతరం లబ్దిదారులకు సుమారు 64 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్, జడ్పిటిసి గోలి ప్రణీత తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మండల రైతు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మంచాల రవికుమార్, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరుకొంటి బాలచందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, తాహశీల్దర్ అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



- ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్ అన్నారు. మండలంలోని నందనం, నాగిరెడ్డిపల్లి, బొల్లేపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ధాన్యంతీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్రెడ్డి, సర్పంచులు జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, కడమంచి ప్రభాకర్, మద్ది బుచ్చిరెడ్డి , ఎంపీటీసీలు మట్ట పారిజాత శంకర్ బాబు, మండలం వ్యవసాయ సమన్వయకర్త కంచి మల్లయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్ నాయక్ , మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, కమిటీ నిర్వాహకులు అనిత , శైలజ సూర్యకా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. నామాత్‌పల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ఎల్లాంల శాలిని జంగయ్యయాదవ్ ప్రారంభించారు.



చంటి బిడ్డతో భర్త ఇంటి ముందు బైటాయించి దీక్ష

నవతెలంగాణ -ఆలేరు టౌన్

ప్రేమించి పెళ్లి చేసుకుని తల్లయ్యాక, వదిలేసిన భర్త ఇంటి ఎదుట చంటి బిడ్డతో ఓ తల్లి నిరసన తెలియజేసిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలేరు పట్టణంలోని రామ్ శివాజీ నగర్‌కు చెందిన భార్గవిని తన ఇంటి పక్కనే ఉండే మణికంఠ అనే అబ్బాయి ప్రేమించానని, పోలీసులు, ఊరు పెద్దల సమక్షంలో, నమ్మించి పెళ్లి చేసుకుని తీరా పాప జన్మించాక తల్లి బిడ్డను వదిలేసి వెళ్లాడు. భర్త మణికంఠ ఇంటి ఎదుట చంటి బిడ్డతో కిరోసిన్ డబ్బ పట్టుకొని నిరసన దీక్ష చేపట్టింది. బాధితురాలికి మద్దతుగా తల్లిదండ్రులు బంధువులు నిరసనలో పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ

- వీధుల్లో ప్రవహిస్తున్న మురుగునీరు
- వ్యాధుల బారిన ప్రజలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మున్సిపాలిటిలో డ్రెయినేజీ అస్తవ్యస్తంగా మారింది. మురుగునీరు వీధుల్లో ప్రవహిస్తోంది. పట్టణంలో చేపట్టిన ౹ పారిశుధ్య పనులు నత్తనడకన సాగుతున్నాయి. పట్టణంలోని 12 వార్డులు సాయి గూడెం, బహదూర్ పేట తో కలిపి ఉన్నాయి. ఉన్న పారిశుద్ధ్య సిబ్బందితోని అధికారులు పారిశుద్ధ పనులు చేస్తున్నారు.సిబ్బంది నెలలో ఒకసారి వస్తే మరోసారి పనులకు రావడం గగనంగా మారింది. మేజర్ గ్రామపంచాయతీ నుండి 2019లో మున్సిపాలిటీగా మారిన ఆలేరు పట్టణం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని

పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఎక్కడపడితే అక్కడ మురుగు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. చెత్తాచెదారం పేరుకుపోయి ,పట్టణ మురికికూపంగా తయారైందని ప్రజలు వాపోతున్నారు. చెత్త కుప్పలు గుట్టలుగా పేరుకుపోయి దోమలకు నిలయాలుగా మారాయి. దోమల నివారణకు మున్సిపాలిటీ సిబ్బంది బ్లీచింగ్ చల్లడం ఫినాయిల్, ఫాగింగ్ చేయడం లాంటి చర్యలు చేపట్టడం లేదని చెబుతున్నారు. మురుగునీరు నిలిచిపోయిన కారణంగా , దోమలు విపరీతంగా పెరిగి మలేరియా, డెంగ్యూ తదితర అంటు రోగాలు ప్రబలుతూ ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఆలేరు మున్సిపాలిటీ గా మారిన తర్వాత వివిధ పనుల రూపంలో అధికంగా



బిల్లులు వసూలు చేస్తూ , స్థానిక ప్రజల జేబులు చిల్లులు పెడుతున్నారు తప్ప, మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు పాలకవర్గం శ్రద్ధ చూపడం లేదని, వెంటనే నూతన డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపట్టాలని ఆరో వార్డు ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం నెలకు కనీసం రెండుసార్లు అయినా కాలనీలలో ఆయా అవార్డులలో బ్లీచింగ్, ఫినాయిల్, ఫాగింగ్ చేయడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు. మున్సిపాలిటీ రికార్డులు మాత్రం లక్షల రూపాయల్లో నిధులు ఖర్చు చేసినట్టు చూపిస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పట్టణంలో పారిశుధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.

పదో రోజుకు చేరినవీఓఎల సమ్మె

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలకేంద్రంలో ఐకేపీ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం పదవ రోజుకు చేరుకున్నది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రకళ, కార్యదర్శి మంజుల, కోశాధికారి పద్మ, యాదిరెడ్డి, సిరియాల, జ్యోతి, పాపాచారి, మానస, శాంతి, సుమలత, రమాదేవి, విజయ, శోభ, కరుణ, కల్పన, కవిత, భాగ్యలక్ష్మి, యమున, వనజ, శోభ, శిరీష, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి :మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు 10వ రోజు వీఓఏలు రోడ్లు ఊడుస్తూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం నాయకురాలు నాంపల్లి రోజారాణి, భవాని, భిక్షపమ్మ, వసుమతి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఓఏలు వంటావార్పు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చిలుముల దుర్గయ్య,తరిభిక్షం, పద్మ, భాగ్యలక్ష్మి, సుహాసిని, సత్యనారాయణ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: సమస్యలు పరిష్కరించాలని వీవోఏలు చేపట్టిన సమ్మె 10వ రోజు చేరుకుంది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమ్మె చేస్తున్న వద్ద వంట వార్పు చేసి సహపంక్తి భోజనాలు చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్షురాలు కప్పల లక్ష్మీ ,ఉపాధ్యక్షులు మట్టపల్లి శేఖర్ కార్యదర్శి కంటు చంద్రకళ, కోశాధికారి బానోతు జాను సంయుక్త కార్యదర్శి బొజ్జ సుహాసిని,వీఓఏలు ప్రవీణ్, సౌరమ్మ, లక్ష్మణ్, నాగమణి, సైదమ్మ, సుజాత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫూలే, అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి

నవతెలంగాణ-త్రిపురారం

మండలకేంద్రంలో దళిత, సామాజిక ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించనున్న ఫూలే, బీఆర్.అంబేద్కర్ జనజాతరను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను కోరారు.బుధవారం మండలకేంద్రంలో జనజాతరకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలే రవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, నాయకులు మేకలవెంకన్న, కలకోటి శ్రీను, అవురేండ్ల మనోజ్, అవురేండ్ల సురేష్, అవురేండ్ల రమేష్, పడిశాల శంకరయ్య, మామిడి శ్రీను,జెర్రిపోతుల జానయ్య, రామకృష్ణ బోయ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏకే ఫౌండేషన్ సేవలు అమోఘం అద్వితీయం

నవతెలంగాణ-పెద్దవూర

అక్షరమే ఆయుధం అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఏకే ఫౌండేషన్ చైర్మెన్ అనిల్‌కుమార్ సేవలు అమోఘం,అద్వితీయమని నాటా అధ్యక్షులు,డాక్టర్ కొరసపాటి శ్రీధర్‌రెడ్డి,గ్రేటర్ అట్లాంట తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు తంగిరాల సత్యనారాయణరెడ్డి కొనియాడారు.బుధవారం అమెరికా దేశంలోని జార్జియా లో నాటా ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.12 సంవత్సరాలుగా నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థులు, నిరుద్యోగ యువత,వికలాంగులు,బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం ఎన్నో స్ఫూర్తివంతమయిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేసుకున్నారు.ఇటువంటి ఫౌండేషన్‌కు నాటా అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుంది.

ధాన్యం కాంటాలు వేయాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యక్రమంలో బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఐకేపీ కేంద్రాలలో బస్తాల కొరత,ఇతరత్రా కారణాల పేరుతో అధికారులు కాంటాలు వేయడంలో జాప్యం చేస్తున్నట్లు విమర్శించారు.దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు.వాతావరణం పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర భయాందోళనలకు గురైతునట్లు చెప్పారు.వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించి ధాన్యం కాంటాలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపానాయక్, దయానంద్, బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత కంటి వెలుగు ప్రారంభోత్సవం

త్రిపురారం :మండలంలోని కంపాసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్, స్థానిక సర్పంచ్ అడివయ్యా, వైస్ ఎంపీపీ మట్టయ్య కార్యక్రమాన్ని ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాసరెడ్డి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు హుస్సేన్, డాక్టర్ మోబాషర్ఫుద్దీన్, డీఎల్ఓనాగయ్య, సీహెచ్ఓ తావునాయక్,డీఈఓ కోటేశ్వరరావు,ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎంలు నూర్జహాన్, వీణ,ఆశావర్కర్స్ వెంకటమ్మ, సైదమ్మ, పద్మ, విజయ, సలీమ, కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

యూటర్న్ వద్ద వాహనాల మళ్లింపులకు భద్రతా చర్యలు చేపట్టాలి

ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

యూటర్న్ వద్ద వాహనాల మళ్లింపులకు భద్రతా చర్యలు చేపట్టాలనీ ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ అన్నారు.సూర్యాపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాయినిగూడెం గ్రామం వద్ద జాతీయ రహదారి 65 పై యూటర్న్ బ్లాక్‌స్పాట్‌ను ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్, పోలీసు అధికారులు, జీఎంఆర్,ఎన్‌హెచ్ఏఐ అధికారులతో కలిసి పరిశీలించారు.యూటర్న్ వద్ద వాహనాల మళ్లింపులకు భద్రతా చర్యలు చేపట్టాలని, ఇక్కడ ప్రమాదాలు సంభవించకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఈ యూటర్న్ బ్లాక్‌స్పాట్‌ను పరిశీలించారు. అనంతరం మంత్రి ఆదేశాల మేరకు ఎస్పీ అధికారులతో కలిసి బ్లాక్‌స్పాట్‌ను పరిశీలించి, ప్రమాదాల నివారణ కు తీసుకోవాల్సిన చర్యలకు ప్రణాళికను చర్చించారు.ఎస్పీ వెంట డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్‌రెడ్డి,రవి, స్థానిక సీఐ సోమనారాయణసింగ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పట్టణ సీఐ రాజశేఖర్,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ గౌరీనాయుడు, సీఐలు ఆంజనేయులు, రామలింగారెడ్డి,



ప్రసాద్, నాగార్జున, రాఘవులు, రాజేష్, ఎంటీఓ శ్రీనివాస్, స్థానిక ఎస్సై,చివ్వెంల ఎస్సై, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కమిటీ నియామకాన్ని బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా డి .నరసింహారావు ఉపాధ్యక్షులుగా ఎస్కే. సలీం జనరల్ సెక్రెటరీగా బి. విక్రమ్ ట్రెజరర్ గా డి .గీతా రాణి కార్యవర్గ సభ్యులుగా నిఖిల, రేవతి ,స్వామి ,అనిల్,లలీత తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని రాంరెడ్డి పల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అన్యువల్ డే సెలబ్రేషన్ నిర్వహించారు.మూడేండ్లు నిండిన చిన్నారులతో తల్లుల సమక్షంలో ఆటల, పాటల పోటీలు నిర్వహించి,చిన్నారులకు అసెస్మెంట్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ యశోధ మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్‌కు దీటుగా ఎల్‌కేజీ, యూకేజీ తరహాలో అంగన్వాడీకేంద్రాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు.మూడేండ్లు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని చిన్నపిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారద, అరుణ, భారతమ్మ, చిన్నారులు, చిన్నపిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, బొమ్మగానిధర్మభిక్షం విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్,బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్ విగ్ర ఆవిష్కరణను గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు.తెలంగాణ గౌడ గీత సంఘాలసమన్వయ కమిటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు చలమల అంజయ్యగౌడ్, జూలూరు ఆంజనేయులుగౌడ్, జిల్లా కోటేష్‌గౌడ్, చలమల్ల విజయ్‌గౌడ్,పల్స వీరగౌడ్, కుంభం బాలచందర్‌గౌడ్,పల్సర్ శ్రీనివాస్‌గౌడ్, గౌని వెంకటయ్యగౌడ్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, జూలూరు ఎల్లయ్యగౌడ్, ఎరుకల లక్ష్మీనారాయణగౌడ్, వల్దాస్ తిరుపతయ్యగౌడ్, పబ్బు సాయిల్‌గౌడ్, పల్స లాలైగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడిచి రైతుల నష్టపోతున్నారని, ప్రభుత్వం ఎటువంటి బంధనలు లేకుండా ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని ఎడవెల్లిలో బుధవారం ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్,మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అకాల, వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-అనంతగిరి

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.పంట నష్టాన్ని సంబంధిత అధికారులు సమీక్ష చేసి తెలుసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు.ఐకేపీ సెంటర్‌లోని ధాన్యాన్ని మిల్లులకు తరలింపును సులభతరం చేయాలని కోరారు.

రేషన్ డీలర్లకు కనీస వేతనం నెలకు రూ.30 వేలివ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రేషన్ డీలర్లకు కనీస వేతనం నెలకు రూ.30 వేలివ్వాలని రేషన్ డీలర్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ ,మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు పగిళ్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్ వద్ద వారు విలేకర్లతో మాట్లాడారు.రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.30వేలు, పట్టణప్రాంతాల్లో రూ.35వేలు, మెట్రోపాలిటీ సిటీలలో రూ.40 వేలు చెల్లించాలని కోరారు.ఉచిత బియ్యం పంపిణీకి సంబంధించిన కమీషన్ వెంటనే రిలీజ్ చేయాలని, రేషన్ డీలర్ల సమస్యలపై ఏర్పాటుచేసిన ఐదుగురు మంత్రులతో కూడిన ఉపసంఘం నివేదిక ఆధారంగా వేతనం, ఒక క్వింటాల్‌కు రూ.300 కమీషన్ తక్కువ కాకుండా ఇవ్వాలన్నారు.జూన్ 5వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.సమ్మెకు సన్నాహకంగా ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా ఉన్న సుమారు 2000 మంది రేషన్ డీలర్లతో మే ఒకటో తారీకు నాడు నార్కట్‌పల్లిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్‌హాల్‌లో పెద్దఎత్తున గౌరవ వేతనసాధన సభ నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉబ్బపల్లి వెంకటేష్,కార్యదర్శి దైద మనోహర్, రూరల్ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, ఐఎంజీ అధ్యక్షులు మహ్మద్‌అహ్మద్, వేములపల్లి అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,కార్యదర్శి వెంకటయ్య, మాడుగులపల్లి అధ్యక్షులు సోమన్న, కార్యదర్శి పిచ్చయ్య, దామరచర్ల అధ్యక్షులు కోటిరెడ్డి, కార్యదర్శి లక్కీనాయక్, అడవిదేవులపల్లి అధ్యక్షులు నాగేశ్వరరావు,కార్యదర్శి దేశీయనాయక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పరామర్శ

నవతెలంగాణ-అనంతగిరి

మండలంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షుడు నాగేంద్రబాబు సోదరుడు ఇటీవల యాక్సిడెంట్లో మరణించడంతో బుధవారం దిశా దశ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు అంజన్ గౌడ్ పాల్గొని చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు పడిశాల రఘు,టీయూడబ్ల్యూజేహెచ్-143 యూనియన్ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంగవీటి శ్రీనివాసరావు, మాతంగి సురేష్, ఉపేందర్ ,ఈదయ్య, రాము, సత్యరాజు, కర్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజస్థాపన కోసమే సీపీఐ పోరాటం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సమ సమాజ పోరాటం కోసమే సీపీఐ పోరాటం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మార్క్స్ నినాదంతో పోరాడి ప్రాణాలర్పించిన వారికి గుర్తుగానే ప్రపంచ కార్మికుల దినమైన మేడను జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,దొంతగాని సత్యనారాయణ, గుండా రమేష్, జడవెంకన్న, పి.వెంకట్‌రెడ్డి, సీహెచ్.సైదులు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని గొలనుకొండ గ్రామంలో ఇటీవల వల్లమల్ల లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందింది. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీర్లా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మెన్

నవతెలంగాణ- భువనగిరి రూరల్

చందుపట్ల బ్యాంకు పరిధిలోని చందుపట్ల, గౌస్ నగర్, ఎర్రంబెల్లి, బండ సోమారం, వీరవెల్లి, రామచంద్రాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మెన్ ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు బలుగూరి మధుసూదన్ రెడ్డి, సుబ్బురు మహేందర్, పల్లెర్ల స్వామి, అంగడి బాలమ్మ, గంధ మల్ల వెంకటేశ్వర్లు, తోటకూర శంకరయ్య, చింతల వెంకటరెడ్డి, నల్ల లక్ష్మి, బూరుగు సౌజన్య లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం పై రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

వడగళ్ల వానలు ఈదురు గాలులతో వరణుడు రైతులపై పగబట్టినట్లు అకాల వర్షాలతో రైతులు మళ్లీ నష్టపోతున్నారని కళ్లల్లో తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎగరానికి ఇస్తానన్న 10000 రూపాయల నష్టపరిహారం ఇవ్వకపోవడం శోచనీయమని వెంటనే వారికి పరిహారం అందజేయాలని పేర్కొన్నారు.

స్నేహితుల చేయూత

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

చిన్నప్పటి నుండి ఒకే పాఠశాలలో చదువుకున్న స్నేహితులు తన తోటి మిత్రుడు తండ్రిని కోల్పోయి కష్ట సమయంలో ఉన్నాడని తెలిసి పాఠశాల స్నేహితులు అండగా నిలిచారు. యాదగిరిగుట్ట పట్టణం మూడవ వార్డులో నివసిస్తున్న ఇటుకల నర్సింహా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం అతని కుమారుడు ఇటుకల కృష్ణ 10వ తరగతి స్నేహితులు పరామర్శించి తమవంతు సహాయంగా 50 కిలోల బియ్యం 15 కిలోల నూనె డబ్బాను అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సాయి కృష్ణ, క్రాంతి, సాయిరాం, అర్జున్, మల్లేష్, పరమేశ్, నవీన్, శ్రీకాంత్, మహేష్, నాగరాజు, నరేష్, శ్రీకాంత్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ - భువనగిరి

ఆధ్వర్యంలో నిన్న రాత్రి కురిసిన వర్షానికి ఆరు నెలలు కష్టపడి పండించిన ధాన్యం కొట్టుకుపోతుంటే రైతులు కంటి తడి పెట్టారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాదరాజు ఉమాశంకర్ రావు ఆవేదన వ్యక్తపరిచారు. బుధవారం మార్కెట్ పరిశీలించిన అనంతరం పట్టణంలో తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని భువనగిరిలో ఆ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జిల్లాలో 300 ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 72 ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి రైతులను నానా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా మిగతా 230 ఐకెపి సెంటర్లను త్వరగా ఏర్పాటు చేసి ప్రతి ఒక్క గింజను కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పడమటి జగన్మోహన్ రెడ్డి, నర్లా నర్సింగ్ రావ్, చందా మహేందర్, రత్నపురం బలరాం, రత్నపురం శ్రీశైలం, పుల్ల శివ, మాయ దశరథ, జనగాం కవిత నరసింహ చారి, నల్లమస్ వెంకటేష్, ఎర్పుల శివా, తుమ్మల నగేష్, రమేష్ కోటి పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలు అమలు చేయాలని , ఎనిమిది గంటల పని దినాలు యథావిధిగా కొనసాగించాలని, కార్మికుల హక్కుల రక్షణకోసం పెట్టుబడుదారి విధానాన్ని అంతం చేద్దమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం సీపీఐ కార్యాలయం ఆవరణలో మే డకరపత్రాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, కొత్తూరు శ్రీనివాస్, పల్లె వెంకటేష్ గౌడ్ ,సిద్దులు, కొండే వెంకటేష్,దయ్యాల సంపత్, ఇగిరి కుమార్, జడిగా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలకు పేదల భూములు దారాదత్తం

- ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- ఆలేరుటౌన్



కార్పొరేట్ వ్యవసాయానికి బార్లా తెరుస్తూ పాలకవర్గాలు సమీకృత వ్యవసాయం పేరుతో, కార్పొరేట్ సంస్థలకు పేదల భూములు దారాదత్తం చేస్తూ రైతు మెడకు ఉరితాలు బిగిస్తున్నాయని ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, రైతు స్వరాజ్య వేదిక అధ్యక్షులు కన్నెగంటి రవి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏఐకేఎంఎస్ ప్రతినిధుల మహాసభల్లో భాగంగా రెండో రోజు, ఎస్ కన్వెన్షన్ హాలులో రాష్ట్ర ప్రతినిధుల మహాసభ నిర్వహించారు. ముందుగా ఏఐకేఎంఎస్ జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడాల బిక్షపతి ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి గౌనిఐలన్న అమరవీరులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం ఆహ్వాన సంఘం అధ్యక్షులు పూల నాగయ్య మహాసభ స్వాగత ఉపన్యాసం చేస్తూ విప్లవ రైతు కూలి సంఘం విప్లవాల ఖిల్లా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరులో జరుపుకోవాలని మరింత ఉత్తేజాన్ని నింపుతుందని, భవిష్యత్తుకు రైతాంగ ఉద్యమానికి దోదపడుతుందని ఆకాంక్షించారు.ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో హిందూ పాసిజం పెట్రోగిపోతుందని, మోడీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ చేతిలో కీలుబొమ్మలా మారి, దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సామ్రాజవాదులకు అప్పచెబుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు వ్యవసాయ చట్టాల కోసం పోరాడిన రైతాంగ స్ఫూర్తితో నేడు భారత రైతాంగం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రజల మధ్య వైరుధ్యాన్ని పెంచుతూ కులమాత ప్రాతిపదికన దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నేడు వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించకుండా సబ్సిడీలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరుణోదయ కళాకారులు ఇక్కిరి శ్రీనివాస్, శిఖలం కుమారస్వామి తమ ఆటపాటలతో సబికులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర నాయకులు చిట్టిబాబు, వెంకటేశ్వర్లు ,ఆంధ్ర ప్రదేశ్ నాయకులు ప్రకాష్ ,తెలంగాణ నాయకులు బి భాస్కర్, జడ సత్యనారాయణ, బుర్కా వెంకటయ్య ,ఎల్ భీమన్న, గంగారెడ్డి ,చిలువేరు ఉప్పలయ్య, రామచంద్రం, యాదాద్రి జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, నాయకులు మామిడాల సోమయ్య, నేరేడు స్వామి, వంగాల మధుసూదన్ రెడ్డి, బాల్ రెడ్డి , బాల మల్లేష్ ,టంగుటూరు సర్పంచ్ సమరసింహారెడ్డి, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సహదేవ్, పంజాల మురళి, పి ఓ డబ్ల్యు కార్యదర్శి గడ్డం మంజుల, మాలోత్ మోతిలాల్, ఇక్కిరి శీను, మామిడాల ప్రవీణ్, ఎలగందుల సిద్ధులు పాల్గొన్నారు.





అకాల వర్షంతో..తడిసిన ధాన్యం నెలకొరిగిన పంట

- కన్నీరు పట్టిన రైతులు
- కొనుగోలు కేంద్రాల ఆలస్యం తో పంట నష్టం తీవ్రం

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మంగళవారం కురిసిన బారి వర్షం తో పెద్ద ఎత్తున పంట నష్టము, కొనుగోలుకేంద్రాల ధాన్యం కొట్టుకపోయింది. దీంతో రైతులు కన్నీరు పెట్టుకున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటచేతికొచ్చిన సమయంలో పంట నీటిపాలయ్యింది.జిల్లాలోని 17 మండలాల్లో పంట నష్టం.జిల్లాలో ని 17 మండలంల పంట త్రీవ నష్టం జరిగింది.చౌటుప్పల్ మండలంలో 55 ఎకరాలు, పోచంపల్లి 200 ఎకరాలు, మోత్కూరు 50 ఎకరాలు, అడ్డగూడూరు 40 ఎకరాలు, వలిగొండ 50 ఎకరాలు, భువనగిరి పట్టణం, మండలం 100 ఎకరాలు,రామన్నపేట, గుండాల, ఆత్మకూర్, తుర్కపల్లి,బీబీనగర్, యాదగిరిగుట్ట, బొమ్మలరామారం, ఆలేరు మండలలో సుమారు 500 ఎకరాలకు పైగా పంట నష్టం జరిగింది. జిల్లలో సూమారు1000 లకు ఎకరాల పైగా వరి పంట నెలకోరిగింది. మామిడి తోటలలో పెద్ద ఎత్తన్న కాయలు నెల రాళ్ళాయి.

కొట్టుకపోయిన ధాన్యం.

జిల్లాలోని మార్కెట్ యార్డు,ఇతర కొనుగోలు కేంద్రాలకు అమ్మకాల నిమిత్తం ధాన్యం తీసుకురాగా వర్షానికి కొట్టుకుపోయింది. ధాన్యం పై కప్పిన టార్పాలిన్ లు గాలి దుమరానికి ఎగిరి పోయ్యాయి. గుండాల మండలంలో దాన్యం తడవడం, మొలకెత్తడంతో పాటు పూర్తిగా రంగు మారింది.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఆలస్యంతోటే నష్టం.

జిల్లాలో కొనుగోలు కేంద్రాలను సివిల్ సప్లై ఇతర సంస్థలు ఏర్పాటు చేయకపోవడంతోనే యాదాద్రి భువనగిరి జిల్లాలో మార్కెట్కు వచ్చిన ధాన్యం వర్షానికీ కొట్టుకపోయి తీవ్ర నష్టం జరిగింది. టార్పాలిన్, గోనేసంచులు కొరత కారణం ఆలస్యం గా కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. పది రోజులుగా మార్కెట్ యార్డులో కి, పిఎస్సీలకు, ఐకేపి కేంద్రలకు ధాన్యం వస్తున్న అధికారులు నిమ్మకు నీరొచ్చినట్లుగా వ్యవహరించారు. జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లోసిపిఎం రైతు సంఘాలు ఇతర పార్టీల ఆధ్వర్యంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ నిరసనలు తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో మంగళవారం రాత్రి అకస్మికంగా కురిసిన భారీ వర్షంతో తడిసి ముద్దయింది. భువనగిరి పట్టణంలో రోడ్లమీద మోకాళ్ల లోతు నీళ్ల ప్రవహించాయి. పార్కింగ్ స్థలంలో నిలిపిన పలు వాహనాలకు ఇంజన్లోకి నీళ్ల వెళ్లిస్టార్ట్ కాకుండా మొరాయించాయి. కొత్త బస్టాండ్లో నీరు చేయడంతో రాత్రి బస్సులు రాకపోకలకు అంతరాయంం కలిగింది. భువనగిరి పట్టణంలో నాటిన ఎతైన మొక్కలు నెలకోరిగాయి.

యాదాద్రిఆలయంలో.

యాదాద్రి ఆలయంలో మరోసారి లీకేజీలు బయటపడ్డాయి. మాడా వీధులలో నీరు నిలిచింది. భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో మీరు వచ్చి చెరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్కసరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడ్డది. కొన్ని మండలాలలో ఉదయం వరకు విద్యుత్తు రాక ప్రజలు ఇబ్బందుల్ను ఎదుర్కొన్నారు. భువనగిరి పట్టణంలో ఇటీవల రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లోపాభిష్ట పనులు బయటపడ్డాయి. ప్రధాన రహదారిపై పడ్డ నీరు డ్రైనేజీలోకి వెళ్లిపోకపోవడంతో ప్రయాణికులు ఉదయం వరకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ - భువనగిరి

పీఏసీఎస్ భువనగిరి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ సత్పతి పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ భువనగిరి చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి ,డి సి ఓ పరిమళ దేవి , సివిల్ సప్లై డిఎం డి సి ఎస్ ఓ తుమ్మేటి శ్రీశైలం డైరెక్టర్ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా రోడ్డు వెడల్పు

- నిలిచిపోయినవర్షపు నీరు
- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణంలో రోడ్డు వెడల్పు చేయడం వలన వర్షపు నీరు రోడ్లపై నిలవడం చెరువులుగా తలపించి మంగళవారం రాత్రి వర్షానికి రోడ్లపైకి మోకాలు లోతు నీళ్ల రావడం వలన బైకులు, కార్లు, ఇంజన్లో నీరు పోయి గంటల కొద్ది రహదారులకు ఆటంకం కలిగించాయని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణతెలిపారు. బుధ వారం పట్టణంలో రోడ్డు ఇరుపక్కల వర్షపు నీరు నిలిచిన ప్రదేశాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త మోడల్ అని చెప్పి వర్షం పడ్డ ఒక చుక్క నీరు రోడ్లపై ఉండదని ఇంజనీర్లు మున్సిపల్ అధికారులు తెలిపరన్నారు. చిన్న వర్షానికి పట్టణంలో రోడ్లు చెరువులాగా మారాయన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు ఇంజనీర్లు వర్షం నీరు పోయేటట్టు మరోసారి పరిశీలించి పనులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ-రాజాపేట

రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఎర్రగుంట భాను ప్రసాద్ ఇటీవల మరణించారు. వారి కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సందుల సంధిలా భాస్కర్ గౌడ్ శ్రీశైలం, కాకల ఉపేందర్ ,యస్. తిరుమలేశు, రేగు సిద్ధులు, జస్వంత్ తదితరులుపాల్గొన్నారు.

శ్రీనగర్ లోను ఇలా లేదు

- ఇదంతా ప్లాన్‌తోనే చేసినట్టు ఉంది
- ఎఫ్ఐఆర్ అయ్యాకే ఇక్కడి నుండి కదులుతా
- విలేకరుల సమావేశంలో జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

శ్రీనగర్‌లోను తిరిగాను..ఎవరు నాపై దాడి చేయలేదు..నా సొంత రాష్ట్రం తెలంగాణ బిడ్డగా ఇక్కడికి వచ్చాను. మా పిపి రాజేష్‌కుమార్‌పై దాడి చేయడం దేశంలో ఇంతకన్నా దురదృష్ట కరమైన సంఘటన మరొకటి ఉండదని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహజాది ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమం, మైనార్టీల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించేందుకు జిల్లా కేంద్రానికి వచ్చిన ఆమె మొదట జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించి సమీక్షించారు. అనంతరం జిల్లా మైనార్టీ నాయకులతో



ఏర్పాటు చేసిన సమావేశంలో మైనార్టీ నాయకులు సమస్యలను కమిషన్ సభ్యురాలు దృష్టికి తీసుకువచ్చే సమయంలో కొద్దిసేపు మాట్లాడాలని ప్రతి ఒక్కరికి అవకాశం వచ్చే విధంగా చూడాలని జాతీయ కమిషన్ సభ్యురాలు సూచించడంతో మాట్లాడడానికి సమయమివ్వాలని కొంతమంది మైనార్టీ నాయకులు గొడవకు దిగారు.ఆ సమయంలో అక్కడే ఉన్న జిల్లా మైనార్టీ అధ్యక్షులు రజియోద్దీన్ సమావేశ వేదిక వద్దకు వచ్చి అకారణంగా పిపి పై దాడి చేశారు. ఈ సందర్భంగా దాడిని ఖండిస్తూ ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న నాకు కేంద్రం అధికారికంగా నియమించిన పిపి పై లా అండ్ ఆర్డర్ ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాల యంలో దాడి చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారిపై దాడి జరిగిందంటే సామాన్య ప్రజలను ఎంత భయాందోళనకు గురి చేస్తున్నారో, వారిపై ఎంతటి అరాచకాలు చేస్తున్నారో అర్థం చేసు కోవచ్చన్నారు. మైనారిటీల అభివృద్ధి జరగవద్దని, వారి సమస్యలు తెలుసుకోకూడదనే ఉద్దేశంతోనే దాడి చేశారు. మైనార్టీల అభివృద్ధిని అడ్డుకునేందుకు ముఖ్యంగా మైనారిటీలో అత్యధికంగా ఉన్న ముస్లింల అభివృద్ధిని అడ్డుకునేందుకు ఇలాంటి వ్యక్తులు చాలామంది ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. జాతీయ మైనార్టీ కమిషన్ నుండి జిల్లా ఎస్పీ అపూర్వరావుకు ఫిర్యాదు చేశామని ఎఫ్ఐఆర్ నమోదు అయ్యాకే ఇక్కడి నుండి బయలుదేరుతానని తెలిపారు.

తాటికల్ వృద్ధాశ్రమంలో అన్నదానం

నకిరేకల్ :భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సబితమ్మ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మండలంలోని తాటికల్ శివారులోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ , దైద స్వప్న, నాయకులు యం.డి యూసుఫ్ , దీకొండ ధనమ్మ , చెనగోని రాజశేఖర్‌గౌడ్ , దైద సురేష్, నర్సింగ్ మహేష్ గౌడ్ , ప్రమోద్ కుమార్, వంటెపాక సతీష్ , వంటెపాక నక్షత్ ,చెరుపల్లి సైదులు , పశుపతి, పొట్టబత్తుల నరేష్ , నల్లొండ సాయి , నల్లొండ మహేష్ , పందిరి సతీష్ , ప్రభు కుమార్ , వెంకటేష్, మధు , శ్రవణ్ , జానీ , జావీద్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో ని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. 3 నుండి 6 సంవత్సరాల లోపు విద్యార్థులకు సంవత్సర కాలంగా నేర్చుకున్న పాఠాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం చిన్నారులందరికీ గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ వెంకన్న, సూపర్వైజర్ సునీత మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పటిష్టం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో కార్పొరేట్ స్కూల్ దీటుగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం జరపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవా డీ టీచర్ మామిళ్ల నాగమణి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

50 కేజీల బియ్యం పంపిణీ

నార్కట్‌పల్లి :మండల పరిధిలోని బాజకుంట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందిన వర్కాల పరుష రాములు కుటుంబానికి బుధవారం బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 50 కేజీల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు చెరుకు శాంతి కుమార్ ఉపాధ్యక్షులు బెక్కంటి గణేష్ ప్రధాన కార్యదర్శి ఒంగాల లక్ష్మయ్య అక్కనపల్లి బూత్ అధ్యక్షులు మంద పరుష రాములు ఇతర నాయకులు పాల్గొన్నారు.

బదిలీలు, ప్రమోషన్లు వేసవి సెలవుల్లో పూర్తి చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావ రవి

నవతెలంగాణ-నల్లగొండ

ఈ వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు షెడ్యూల్ వచ్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె. జంగయ్య ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం భవనంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల ప్రారంభం నాటికి ప్రమోషన్లు ఇచ్చినట్లయితే విద్యార్థులకు న్యాయం జరిగి ప్రభుత్వ పాఠశాలలు రక్షింపబడతాయి కావున వెంటనే ప్రభుత్వం బదిలీల ప్రమోషన్లు షెడ్యూలు విడుదల చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలలో డార్విన్ సిద్ధాంతం చరిత్రను తొలగించి మత భావాలను చేర్చడం ద్వారా విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని సైంటిఫిక్ టెంపర్ దెబ్బతింటుందని వెంటనే ఇలాంటి చర్యలు మానుకోవాలని లేనట్లయితే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శులు ఏం రాజశేఖర్ రెడ్డి, జి నాగమణి



మాట్లాడుతూ మే 2న నల్లగొండ పట్టణ కేంద్రంలో గల పోలీస్ ఆడిటోరియంలో జరిగే దాచూరి రామి రెడ్డి గారి స్మారక సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం , ఉపాధ్యక్షులు శ్రీనివాసాచారి, అరుణ కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, సైదులు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

చెరువుగట్టులో జడ్జి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెర్వుగట్టు లో గల శ్రీ పార్వతి సామెత జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో.పెద్దపల్లి నుంచి నల్లగొండ జిల్లాకు ప్రిన్సిపాల్ జిల్లా జడ్జిగా చార్జ్ తీసుకున్న ఎం. నాగరాజు బుధవారం. ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ ఆచారం ప్రకారం ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కమిషనర్ మహేంద్ర కుమార్ . ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ ,ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవోను సన్మానించిన సర్పంచులు

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు ఎంపీడీవో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ భాస్కర్ ను బుధవారం సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సర్పంచ్ల ఫోరం మండలం అధ్యక్షుడు మిర్యాల వెంకన్న , రాష్ట్ర సర్పంచ్ ఫోరం కార్యదర్శి గుర్రం సత్యం , సర్పంచులు తాటికొండ సంతోష సైదులు , పగిళ్ల భిక్షమయ్య , పంతంగి పద్మ స్వామి గౌడ్ , నందిపాటి రాధా రమేష్ , కర్నాటి మహేశ్వరి ఉషయ్య తదితరులు ఉన్నారు .

సత్తమ్మకు నివాళులర్పించిన పద్మశాలి సంఘం నాయకులు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని సంతోష్‌నగర్‌లో మృతి చెందిన నామని సత్తమ్మ (82) మృతదేహాన్ని బుధవారం చిట్యాల భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సంఘం బాధ్యులు జెల్ల మనోహర్, జెల్ల సత్తయ్య, తడక మురళి, ఇనుగంటి కృష్ణయ్య, మిర్యాల సత్యనారాయణ, గంజి గోవర్ధన్, నామని శివలింగం తదితరులు ఉన్నారు.

ఈదమ్మ గుడి ద్వితీయ వార్షికోత్సవం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గల ఈదమ్మ గుడి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమంలో అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాతి మంజుల శ్రీను గౌడ్,మాజీ వార్డు సభ్యులు కాటం సత్యయ్యహనుమాన్ దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, నాతి గోపాల్, బొడ్డుపల్లి శీను,అంశల శ్రవణ్, గోలి మహేష్, ఆరూరి నరసింహ, ఆరూరి శ్రీను, ఆరూరి బిక్షపతి,ఎల్లాముల లక్ష్మయ్య, ఎల్లాముల బసవయ్య, బైకాని స్వామి,మేడి రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు గుండ్రాంపల్లికి రానున్న మందకృష్ణ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి నేడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రానున్నారు. గ్రామంలోని అంబేద్కర్ భవనం వద్ద ఆరోజు సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను వారు ఆవిష్కరించనున్నారు. విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు బస్సు మధుసూదన్, ప్ర. కార్యదర్శి దుబ్బ విగ్నేశ్వర్, సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ- నల్లగొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న పీఆర్‌టీయూ తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తామని అందుకోసం ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుందని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి అనుకూలంగా ఏర్పడిన ఏకైక సంఘం పీఆర్‌టీయూ తెలంగాణ అని సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై పని చేయాలన్నారు. నిరంతర తపనగలిగిన వ్యక్తి బిక్షం గౌడ్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిక్షం గౌడ్ టీఆర్‌టీ సంఘం నుంచి బయటకు వచ్చిన తర్వాత వేలాది మంది ఉపాధ్యాయులు ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ పీఆర్‌టీయూ తెలంగాణలో చేరడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పీఆర్‌టీయూ తెలంగాణ బలోపేతం లక్ష్యంగా కదలివచ్చిన ఉపాధ్యాయ లోకం మునుముందు కూడా ఇదే స్ఫూర్తితో సంఘం ఉన్నతికి పాటుపడాలన్నారు. సుంకర బిక్షం గౌడ్ తో పాటు సుమారు 2000 మంది ఉపాధ్యాయులు టీఆర్‌టీయూ నుంచి పీఆర్‌టీయూలో చేరారు. ఈ సమావేశంలోరాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి శంకర్ నాయకులు బిక్షపతి శరత్ భాస్కర్ గౌడ్ శ్రీనివాస్ కృష్ణ బద్రీనాథ్ రవిశంకర్ అద్దంకి సునీల్ కుమార్ రామకృష్ణారెడ్డి ధనలక్ష్మి వసంత కళ్యాణి వనజ ఇతరులు ఉన్నారు.

పదోరోజూ కొనసాగిన వీఓఏల సమ్మె


చిట్యాలటౌన్: చిట్యాల మండలంలో వివో ఏలుచేస్తున్న సమ్మె బుధవారం పదవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా రోడ్లను ఊడుస్తూ తమ నిరసనను తెలియజేశారు. అనంతరం సీఐటీయూ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు వైయస్సార్ తెలంగాణ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ పోకల అశోక్, స్థానిక కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాస్ రెడ్డి జంపాల వెంకన్న , గణేష్ తమ మద్దతును తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎద్దుల లక్ష్మి, గుడిసె పద్మ, మహంకాళి వనజ కుమారి, పాకాల సత్యనారాయణ ,దేశపాక సత్తమ్మ, వడ్డగాని విజయ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: వీవోఏలకు 26వేల గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం చీపురుతో ఊడిచి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు తండు సుమీల, ఏడాకుల సంధ్య, కార్యదర్శి కాడింగు వీరభద్రయ్య, కమిటీ సభ్యులు వాణి, రాణి, మరియా రోజా, భాగ్యలక్ష్మి, మునం శీను పాల్గొన్నారు.

నెల్లికల్ లిఫ్ట్‌ను వచ్చే ఏడాది మే వరకు పూర్తి చేస్తాం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

గిరిజనుల చిరకాల స్వప్నం నెల్లికల్ లిఫ్ట్ పనులు వచ్చే ఏడాది మే నెల వరకు పూర్తి చేసి సాగునీళ్లు అందిస్తామని నాగార్జున సాగర్ ఎంఎల్ ఏ నోముల భగత్ హామీ ఇచ్చారు. బుధవారం తిరుమల గిరి సాగర్ మండలంలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమీపంలో నిర్మించే నెల్లికల్ లిఫ్ట్ పనులను ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించిమాట్లాడారు.నెల్లికలు లెఫ్ట్ గత పాలకులు 5000 ఎకరాలు సాగునీరు అందించే విధంగా రూపొందించిన ఇక్కడ ఉన్న రైతుల బాదను చూడలేక 25 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేయించిన ఘనత సిఎం కెసిఆర్ దే అని అన్నారు.గత పాలకులు చేయలేని పనిని ముఖ్యమంత్రి కెసిఆర్ సహాయంతో నెరవేరబోతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సమానంగా నెల్లికల్ లిఫ్టుని తీర్చిదిద్దుతామని అన్నారు.గతంలో పనులు ప్రారంభించిన తరువాత ప్రాజెక్టు లోకి నీరు చేరడంతో పనులు నిలిపివేశామన్నారు.ప్రస్తుతం ఇప్పుడు



రింగ్ బండ వేయించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.నెల్లికలు లిఫ్ట్ మోటార్ పనులు మరియు పైపులైన్లు యుద్ధప్రాతిపదికంగా రెండు ఒకేసారి పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, సర్పంచులు జగ్గీ , స్వామినాయక్, దేవుడు ,ఎంపీటీసీ సుజాత పాండు నాయక్ ఉపసర్పంచ్ మేకపోతుల కార్తీక్, మార్కెట్ డైరెక్టర్ హరికృష్ణ, పెద్దిరాజు, షేక్ బషీర్, రమేష్ నాయక్, మల్లికార్జున్, కాళేశ్వర్ రావు, బుర్రి బాలనర్సింహా, బుర్రి శ్రీను, వాట్టాల కృష్ణ, సక్రు నాయక్, పెద్ద వెంకట్ రెడ్డి, శ్రీను, గోపి, రమ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రవీందర్ రెడ్డి ఎన్నిక

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని గుండ్ల గూడెం గ్రామానికి చెందిన గజ్జల రవీందర్ రెడ్డి జిల్లా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎన్నికయ్యారు. బుధవారం పాల సంఘం చైర్మెన్ మైదం రంగయ్య ఆధ్వర్యంలో వారిని గ్రామపంచాయతీ ఆవరణ ముందు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇస్తారి, మధుసూదన్ రెడ్డి ,రాములు, అంజిరెడ్డి ,యాదగిరి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసినసీపీఐ(ఎం)నాయకులు



నవతెలంగాణ- భువనగిరి రూరల్

మండలంలోని అనాజిపురం గ్రామ అభివృద్ధి పనుల కోసం బుధవారం సీపీఐ(ఎం)క్మి నాయకులు మాజీ పాల సంఘం చైర్మెన్ ఎదునూరి మల్లేశం, మాజీ నీటి సంఘం చైర్మెన్ గూనుగుంట్ల శ్రీనివాస్ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిశారు. గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో ఉన్నటువంటి పెద్ద కాలువ, ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి పాత బావిని పూడ్చడానికి 10 లక్షల రూపాయలు, కమ్యూనిటీ హాల్స్ 15 లక్షలు, ఈద్గా నిర్మాణానికి రూ.8లక్షలు సీసీ రోడ్లకు పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసేందుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలోని దత్తయపల్లి లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ,ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ధనావత్ బిక్కు నాయక్, తుర్కపల్లి ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, రైతు మండల కన్వీనర్ కొమిశెట్టి నరసింహులు ,పి ఎస్ సి ఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,దత్తాయపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ,సర్పంచ్లు రామ్మోహన్ శర్మ, కల్లూరు ప్రభాకర్ రెడ్డి ,గుడిపాటి వాణిశ్రీ అమరేందర్ రెడ్డి ,మండల కో ఆప్షన్ మెంబర్ రహమద్ షరీఫ్ ,దత్తయపల్లి మాజీ సర్పంచ్ నుచ్చు రమేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహవిష్కరణ కార్యక్రమం మంగళవారం రాత్రి సాయంత్రం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ పగడాల అశోక్ ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గరిసె నరసమ్మ నరసింహ, ఎంపీపీ నూతి రమేష్ రాజ్, వాకిటి అనంతరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ దుబ్బ దానయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుబ్బ దాసు, ఉపాధ్యక్షులు వెంకట గల్లా చంద్రయ్య, ఉపసర్పంచ్ మౌనిక, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దుబ్బ నరేష్, దుబ్బ లింగం, వెంకటగల్ల వెంకటేష్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, సీపీ(ఐ)ఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, వెంకటేష్ ,గ్రహ దాత దుబ్బ రాములమ్మ మల్లయ్య, ఆర్గనైజింగ్ కమిటీ కోరబోయిన సురేష్, వెంకట గల్లా బాల నరసింహ, ప్రవీణ్, దుబ్బ శివ శంకర్, ముత్యాల దానయ్య, చింతల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-గుండాల

అకాల వర్షాలకు తడిసి రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు,పోతరబోయిన సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద వందమంది రైతులతో కలసి రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా ప్రతిఏటా గుండాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నెలరోజులు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల బస్తాలు,కాంటాలు, వాహనాలు సకాలంలో అందక మిల్లర్లు దిగుమతి చేసుకోకపోవడంతో పాటు ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో రెండు నెలల పాటు ఆలస్యంగా పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులు రాస్తారోకో వద్దకు చేరుకుని బందోబస్తు నిర్వహించారు. అనంతరం తడిసిన ధాన్యపు రాశులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అత్తి సత్తయ్య, మాదరబోయిన యాదయ్య,లింగయ్య,మల్లేశ్, భాస్కర్,సతీష్,మద్దెపురం శేఖర్, సోమయ్య,లక్ష్మి యాదమ్మ రైతులు పాల్గొన్నారు.



గుండాల



గుండాల

'తడిసిన ధాన్యమును ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

అడ్డగూడూర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం పది రోజులు అయినప్పటికీ, ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం వలన వడగండ్ల వానలకు ధాన్యం తడిసి ముద్దయినది ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అన్యపర్తి జ్ఞాన సుందర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ దశరథ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మీదేవి కాలువ గ్రామంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని రాపాక గ్రామ రైతులు ధాన్యం కొనుగోలు చేయాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి కాలువ గ్రామ సర్పంచ్ నారగోన అంజయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వల్లంబట్ల రవీందర్రావు , ఉప సర్పంచ్ గంగరాజు , కంబాల భద్రయ్య, రైతులు బి యాదగిరి, బి విజయ, విజయ్, ఉప్పలయ్య, శ్రీరాములు, వీరయ్య సతీష్, మహిళా రైతులు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అకాల వర్షాలతో అన్నదాత దిగాలు

నవతెలంగాణ -బొమ్మలరామారం

అకాల వర్షాలు, ఈదురు గాలులకు అన్నదాతలు దిగులు చెందుతున్నారు. కోతలకు సిద్ధమైన పొలాల్లో రాళ్ల వాన పడుతుండడంతో వడ్ల గింజలు నేలరాయితున్నాయి. వడగలు నష్టపోయిన రైతులకు రెండు రోజులుగా వీస్తున్న గాలులతో ఆందోళన చెందుతున్నారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో కోసిన ధాన్యం తీసుకువచ్చి బండ మీద పోయేగా రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయిపోయింది. చేతికొచ్చిన పంట కొన్ని గంటల్లో అమ్ముడు పోతుందనే సమయంలో భారీ వర్షం వచ్చి రైతులకు కన్నీరు మిగిల్చింది. ఈ అకాల వర్షాల కారణంగా పలు గ్రామాలలో పంట నీటి పాలైంది. అలాగే ఇదురు గాలుల వల్ల మామిడి, జామ, మక్క, మిరప వంటి పంటలు నేల రాలాయి.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నిన్న రాత్రి అకాల వర్షానికి నష్టపోయిన పంటనను సర్పంచ్ బీరప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నారు.దానిలో భాగంగా నష్టపోయిన రైతులను కూడా ఆదుకోవాలి.



మేడే ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలి

నవతెలంగాణ- రామన్నపేట

చీకాగో మే డే పోరాట ఉద్యమ స్ఫూర్తితో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలిపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు.. మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా చేసిందన్నారు. వీటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే నర్సింహ్మా, ఏఐటియుసి మండల అధ్యక్ష, కార్యదర్శులు శివరాత్రి సమ్మయ్య, బత్తుల సత్తయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, ఏఐటియుసి మండల కార్యవర్గ సభ్యులు దుర్యోధను, పర్సా సుదర్శన్, గొరిగే శంకరయ్య, కూనూరు లక్ష్మీనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చైర్మెన్

నవతెలంగాణ -బీబీనగర్

మండల వ్యాప్తంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆ సంఘం చైర్మెన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. పడమటి సోమరం, మక్తునాంతరం వెంకిర్యాల, పల్లెగూడెం, రుద్రవెల్లి, రాఘవాపురం, చిన్న రావులపల్లి, భట్టుగూడెం, గుర్రల దండి, నీలా తండా, మాదారం, రాయపహాడ్, ముగ్దుంపల్లి, గొల్లగూడెం, లలో సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, సంఘం డైరెక్టర్లు పంజాల సత్తయ్య, బద్దం అంజిరెడ్డి, జిట్టా నర్సిరెడ్డి, బానోతు మధు నాయక్, సురకంటి బాల్రెడ్డి చింతల శ్రీనివాస్ రెడ్డి, నాగరాజ్, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మండలంలోని బ్రాహ్మణపల్లి, లక్ష్మీదేవి గూడెం, జంపల్లి, పెద్దపలుగు తండా, ఎర్రబెట్టి తండా, అన్నంపట్ల, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్, ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోళి ప్రణిత పింగళ్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురకంటి సుధాకర్ రెడ్డి, చీర ఐలయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు



బాలచందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.